


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక




సంపుటి: 3 సంచిక: 354, పేజీలు - 08

గురువారం, ఏప్రిల్ 11, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam, Tirupati

## కలిసిపోయిన కాంగ్రెస్, ఎంఐఎం

### - ఏంటా స్కెచ్.?

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** అధికారంలో ఎవరు ఉంటే వారికి కొమ్ముకాసే పార్టీ ఎంఐఎం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి ఇదే సంప్రదాయాన్ని కొనసాగిస్తోంది. తెలంగాణ వచ్చాక పదేళ్లు బీఆర్ఎస్ అధికారంలో ఉండగా, ఆ పార్టీకి అసోసియేట్‌గా కొనసాగుతూ వచ్చింది.

తమ పనుల చేసుకునేందుకు, పాత బస్తీలో జరిగే కార్యకలాపాల్లో ప్రభుత్వ అధికారులు అడుగు పెట్టకుండా ఉండేందుకు ఎంఐఎం ఇలా చేస్తుంది అన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఇప్పుడు అసద్ భాయ్ ఇప్పుడు హస్తంతో దోస్తీకి సై అన్నారు. పాత దోస్తు కేసీఆర్‌కు కటీఫ్ చెప్పేశారు. ఇక బొటాబొటి మెజారిటీతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ కూడా సుస్థిరత కోసం ఎంఐఎంతో దోస్తీకి పచ్చ జెండా ఊపింది.

**హైదరాబాద్‌లో ఎంఐఎంకు మద్దతు..**

లోక్‌సభ ఎన్నికల్లో 14 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్ హైదరాబాద్, కరీంనగర్, ఖమ్మంపై ఇంకా ఎటూ తేల్చడం లేదు. హైదరాబాద్‌లో అసద్‌ను ఢీకొట్టేందుకు ముస్లింనే బరిలో దించాలని భావిస్తోందని ప్రచారం జరిగింది. ఇప్పటికే బీజేపీ మాధవీలతకు టికెట్ ఇచ్చింది. ఆమె పాతబస్తీకి చెందిన నేత కావడంతో ఎంఐఎం అధినేతలో టెన్షన్ మొదలైంది. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ కూడా అభ్యర్థిని నిలిపితే తన ఓటు బ్యాంకు దెబ్బతినడంతోపాటు బీజేపీ అభ్యర్థి గెలుస్తుందని లెక్కలు వేసుకున్నారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో కాంగ్రెస్ పోటీ చేయకుండా చాలా రోజులుగా ఒత్తిడి తెస్తున్నారు. ఈ క్రమంలో అసద్ కోరిక మేరకు ఎంఐఎంపై పోటీ చేయకూడాదని కాంగ్రెస్ నిర్ణయించింది. అసద్‌కు మద్దతు ఇవ్వాలని డిసైడ్ అయినట్లు హస్తం నేతలు తెలిపారు.

**ఎంఐఎం కంచుకోటగా..**

హైదరాబాద్ ఎంపీ స్థానం ఎంఐఎంకు కంచుకోటగా ఉంది. 1989 నుంచి 2019 వరకు ఇక్కడ ఎంఐఎం వరుసగా గెలిచింది. అంతకుముందు అసద్ తండ్రి సలావుద్దీన్ ఒవైసీ గెలవగా, ఇప్పుడు అసదుద్దీన్ విజయం సాధిస్తున్నారు. ఈ క్రమంలో 35 ఏళ్ల మజ్లిస్ ఆధిపత్యానికి గండి కొట్టాలని బీజేపీ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. అందుకు ఇక్కడి నుంచి పాత బస్తీకే చెందిన కరుడుగట్టిన హిందూ వాది అయిన విరించి ఆస్పత్రుల చైర్‌పర్సన్ మాధవీలతను బరిలో దించింది. ఇప్పటికే పాత బస్తీలో అసద్ కుటుంబంపై, ఎంఐఎంపై వ్యతిరేకత పెరిగింది. ఈ పరిస్థితిలో కాంగ్రెస్ కూడా అభ్యర్థిని నిలిపితే అది బీజేపీకే లాభం జరుగుతుందని ఎంఐఎం అధినేత భావించారు. దీంతో మజ్లిస్ ఆధిపత్యానికి చెక్ పడుతుందని గుర్తించి.. కేసీఆర్‌కు కటీఫ్ చెప్పి.. హస్తంతో నేస్తానికి

6లో ▶

## కేజ్రీవాల్‌కు సుప్రీంలో ఎదురుదెబ్బ

### - విచారణకు తీసుకోని పిటిషన్



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో మనీలాండరింగ్ ఆరోపణలతో ఈడి అధికారులు అరెస్ట్ చేయగా ప్రస్తుతం తీహార్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కు ఎక్కడికి వెళ్ళినా చుక్కెదురవుతుంది. తాజాగా బుధవారం సుప్రీంకోర్టులో కేజ్రీవాల్ కు ఎదురు దెబ్బ తగిలింది. ఈడీ తనను అరెస్ట్

6లో ▶

## కంటోన్మెంట్ అభ్యర్థిగా నివేదిత ఖరారు

### - ఫిక్స్ చేసిన కేసీఆర్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా నివేదిత పేరును పార్టీ అధినేత కేసీఆర్ ఖరారు చేశారు. పార్టీ ముఖ్యులు, స్థానిక నేతలతో చర్చించిన అనంతరం దివంగత ఎమ్మెల్యే సాయన్న కూతురు నివేదితను అభ్యర్థిగా ప్రకటించినట్లుగా

6లో ▶

## వెంటాడుతాం వేటాడుతాం

### - సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ కీలక వ్యాఖ్యలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాజకీయం కొత్త మలుపులు తిరుగుతోంది. పార్లమెంట్ ఎన్నికల వేళ పై చేయి సాధించేందుకు ప్రధాన పార్టీలు ప్రయత్నాలు చేస్తున్నాయి. 14 ఎంపీ సీట్లు సాధించటమే లక్ష్యంగా సీఎం రేవంత్ వ్యూహాలు అమలు చేస్తున్నారు. బీజేపీ ఈ సారి మెజార్టీ సీట్లలో గెలుపు పై ఫోకస్ చేసింది. మాజీ సీఎం కేసీఆర్ ఈ నెల 13 నుంచి ఎన్నికల ప్రచారం ప్రారంభించాలని నిర్ణయించారు. ఈ సమయంలోనే సీఎం రేవంత్ లక్ష్యంగా కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేసారు.

**హామీలు అమలు చేయాలి**

కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే వెంటాడుతాం, వేటాడుతాం అని సీఎం రేవంత్‌ను కేటీఆర్ హెచ్చరించారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గం సమావేశంలో కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేసారు. రాజకీయాల్లో

6లో ▶

## మాజీ డీసీపీ రాధాకిషన్ రావుపై మరో కేసు నమోదు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడు టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్ రావుపై జూబ్లీహిల్స్ పీఎస్‌లో కేసు నమోదైంది. ఆయనతో పాటు మరో 8 మందిపై జూబ్లీహిల్స్ పోలీసులు 386, 365, 341, 120బి రెడ్ విత్ 34 సెక్షన్‌ల కింద కేసు నమోదు చేశారు. బిజినెస్ మ్యాన్ చెన్నుపాటి వేణు మాధవ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు తాజా కేసు నమోదైంది. గతంలో ఓ వ్యక్తి తన కంపెనీలో కొన్ని షేర్లు కొని, చివరికి కంపెనీనే స్వాధీనం చేసుకునేందుకు టాస్క్‌ఫోర్స్ డీసీపీ రాధాకిషన్‌రావు సాయంతో కిడ్నాప్ చేసి చిత్రహింసలకు గురిచేశారని ఆరోపించారు.

**అసలేం జరిగిందంటే..**

చెన్నుపాటి వేణు మాధవ్ హార్వర్డ్ యూనివర్సిటీలో ఎంబీఏ చేశారు. క్రియా పేరుతో 2011లో హెల్త్ కేర్ సర్వీసు ప్రారంభించినట్లు తెలిపారు. ఏపీలో 165 హెల్త్‌కేర్ సెంటర్లు ఏర్పాటు

6లో ▶

## బాబు ఎన్నికల ముందు గంగ, తర్వాత చంద్రముఖి

### - పల్నాడు సభలో జగన్ ఎద్దేవా

- పల్నాడు జిల్లా పిడుగురాళ్లలో మేమంతా సిద్ధం సభ
- తాము 2.31 లక్షల ఉద్యోగాలు ఇచ్చామన్న జగన్
- చంద్రబాబు 32 వేల ఉద్యోగాలే ఇచ్చాడని వ్యాఖ్యలు
- జాబు రావాలి అంటే మీ బిడ్డ ప్రభుత్వమే రావాలని వివరణ




**పల్నాడు (ప్రశ్న న్యూస్)** ఇవి కేవలం ఎమ్మెల్యేలను, ఎంపీలను ఎన్నుకునే ఎన్నికలు మాత్రమే కావని మనం వేసే ఓటుతో మన తలరాతలు మార్చే ఎన్నికలు అని సీఎం జగన్ అన్నారు. గత 58 నెలలుగా ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను భరోసా అని అన్నారు. ఇది జగన్ కు చంద్రబాబుకు మధ్య జరుగుతున్న ఎన్నికలు కావని ప్రజలకు చంద్రబాబు మోసాలకు మధ్య జరుగుతున్న ఎన్నికలు అని అన్నారు. ఇందులో జగన్ పేదల పక్షపాతి అని అన్నారు. కాబట్టి, కుటుంబంలోని ప్రతి ఓటు వైఎస్ఆర్ సీపీకి వేయాలని పిలుపు ఇచ్చారు. ప్రతి ఒకరు లోతైన ఆలోచన చేసి నిర్ణయం తీసుకోవాలని అన్నారు. జగన్ కు

6లో ▶

## ప్రజలు కన్నెర్ర చేస్తే జగన్ పారిపోతారు

### - తణుకులో ప్రజాగళం సభ

- హాజరైన చంద్రబాబు, పవన్ కల్యాణ్
- ప్రజాగళం ధాటికి వైసీపీ కొట్టుకుపోవడం ఖాయమన్న చంద్రబాబు
- మరోసారి ముగ్గురం కలిశామని, ఇక తమకు ఎదురులేదని ధీమా

**పశ్చిమ గోదావరి జిల్లా తణుకులో నిర్వహించిన ప్రజాగళం బహిరంగ సభలో టిడిపి అధినేత చంద్రబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. తణుకులో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తో కలిసి బహిరంగ సభను నిర్వహించిన చంద్రబాబు జగన్ కబంధ హస్తాల నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసమే తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమిగా ఏర్పడ్డాయని తణుకు వేదికగా స్పష్టం చేశారు.**



**ప.గోదావరి (ప్రశ్న న్యూస్)** పశ్చిమ గోదావరి జిల్లా తణుకులో ఏర్పాటు చేసిన ప్రజాగళం సభలో టీడీపీ అధినేత చంద్రబాబు ప్రసంగించారు. ప్రజాగళం ధాటికి ఏపీ నుంచి వైసీపీ కొట్టుకుపోవడం ఖాయమని అన్నారు. ప్రజాగ్రహానికి వాయువు తోడైందంటూ పక్కనే ఉన్న పవన్ కల్యాణ్ ను చూపించారు. నేడు తణుకు సభ సాక్షిగా చెబుతున్నా సైకిల్ స్పీడుకు ఎదురులేదు, గ్లాసు జోరుకు తిరుగులేదు, కమల వికాసానికి అడ్డే లేదు అని అభివర్ణించారు. రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి మూడు పార్టీలు చేతులు కలిపాయి మూడు పార్టీల జెండాలు వేరైనా అజెండా ఒక్కటేనని అన్నారు. పదేళ్ల కిందట

6లో ▶

## త్వరలో ట్రాఫిక్ ఫ్రీ జర్నీ

### - రద్దీ ప్రాంతాల్లో జంక్షన్ల అభివృద్ధి - హెచ్ఎండీఏ కీలక నిర్ణయం



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ మహా నగరంలో ట్రాఫిక్ రద్దీ విపరీతంగా పెరిగింది. వ్యక్తిగత వాహనాలు వాడేవారి సంఖ్య పెరగటంతో వాహనాల రద్దీ ఎక్కువైంది. దీంతో ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. కొత్తగా రోడ్లు, ఫ్లైఓవర్లు, అండర్ పాసులు నిర్మించింది. అయినా కొన్ని చోట్ల విపరీతమైన ట్రాఫిక్ ఉంటోంది. ఈ నేపథ్యంలో

6లో ▶

## ఎదిరించే వాడు లేకపోతే బెదిరించేవాడిదే రాజ్యం



**నిడదవోలు (ప్రశ్న న్యూస్)** నిడదవోలులో నిర్వహించిన ప్రజాగళం సభలో జనసేనాని పవన్ కల్యాణ్ ప్రసంగించారు. ఎదిరించే వాడు లేకపోతే బెదిరించేవాడిదే రాజ్యమని అన్నారు. ఏపీలో వైసీపీ అధికారంలోకి వచ్చాక ఐదుగురి చేతిలో రాష్ట్రం నలిగిపోతోందని తెలిపారు. అధికారం, పెత్తనం అంతా వారి చేతుల్లోనే ఉందని ధ్వజమెత్తారు. ఐదుగురు వ్యక్తులు ఐదు కోట్ల మంది ప్రజలను అణచివేస్తుంటే అందరూ కలిసి

6లో ▶


## తాగునీటి సరఫరాను రోజూ పర్యవేక్షించాలి

### - తెలంగాణ సీఎస్ ఆదేశాలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** వర్షాకాలం వచ్చే వరకు తాగునీటి సరఫరాను రోజూ పర్యవేక్షించాలని తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదేశించారు. ఆమె బుధవారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. తాగునీరు, ధాన్యం కొనుగోలు, పాఠశాలల్లో అత్యవసర నిర్వహణ పనులు, వేసవి చర్యలపై ఆమె సమీక్షించారు. రాష్ట్రంలో తాగునీటి పరిస్థితిని నిశితంగా పరిశీలించి, నిరంతరాయంగా నీటి సరఫరా జరిగేలా అద్భుతమైన టీమ్ వర్క్ చేసినందుకు కలెక్టర్లను అభినందించారు. వేసవిలో నీటి ఎద్దడి నివారణకు కలెక్టర్ల వద్ద తగినన్ని నిధులు అందుబాటులో ఉంచినట్లు

6లో ▶



## ఓటమి ఎరుగని కాకా కుటుంబంలో పుట్టిన నైతిక విలువలు కలిగిన లోకసభ అభ్యర్థి గడ్డం వంశీ.



**మంథని (ప్రశ్న న్యూస్ )**పెద్దపల్లి పార్లమెంటు పరిధిలోని కాంగ్రెస్ రాజకీయ కురువృద్ధుడుగా పేరు ప్రఖ్యాతలుగాంచిన భారతదేశ రాజకీయాలను శాసించిన కరుడుగట్టిన కాంగ్రెస్ వాది కాకా. ఆయన మనవడే గడ్డం వంశీ. కాంగ్రెస్ పార్టీ విజయ కేతనం ఎగరవేయడంలో వెంకటస్వామి ప్రస్థానం చెప్పనలవి కానిది. ప్రజాస్వామ్య విలువలను కాపాడినటువంటి వ్యక్తి వెంకటస్వామి. గతంలోపెద్దపల్లి లోకసభ స్థానం నుండి పోటీ చేసిన అభ్యర్థులలోకెల్లా అత్యున్నత ఉన్నత చదువులు చదివి ఎన్నికల బరిలో నిలిచిన రాజకీయ అనుభవం కలిగిన కుటుంబంలో పుట్టిన రాజకీయ వారసుడిగా వచ్చిన యువకిశోరమే గడ్డం వంశీ.బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికై సేవ చేయుటకు ముందుకు వచ్చిన ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని నెలకొల్పడానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అండదండలతో, రాష్ట్ర శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మన్ననలతో వారి తండ్రి చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ ఆశీర్వాదంతో.

వారి అడుగుజాడల్లో కాకా. ఆశయ సాధనలో నడుస్తూ ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మలే ఓటర్లు అని తాత లాగా ప్రజాస్వామ్య రాజకీయాలలో ఓటమెరుగని నాయకునిగా మంచి పేరు తెచ్చుకోవాలని కాకా నైతిక విలువలను కాపాడాలని రాజకీయరంగంలో అభివృద్ధి చెంది ప్రజలకు చేదోడు వాదోడుగా ఉండి ఎన్నో గొప్ప విజయాలను సాధించాలని పెద్దపెల్లి పార్లమెంటుకు అభివృద్ధి మార్గాలను అన్వేషించి 543 లోకసభ స్థానాలలో కెల్లా పెద్ద పెల్లి లోకసభ స్థానాన్ని గొప్పగా తీర్చిదిద్దాలన లక్ష్యంతో ముందుకు వచ్చినటువంటి లోకసభ పోటీలో ఉన్న అభ్యర్థి గడ్డం వంశీ. భారతదేశంలో ప్రస్తుత షెడ్యూలు కులాల లోకసభ స్థానాల సంఖ్య 84 స్థానాలలో కెల్లా పెద్దపెల్లి( ఎస్సీ ) లోకసభ స్థానాన్ని ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా,తీర్చిదిద్దడానికి పెద్ద పెల్లి లోకసభ స్థానం పోటీలో నిలిచిన వ్యక్తి ఓటమి ఎరుగని కాకా మనవడు ఉన్నత విద్యావంతుడు గడ్డం వంశీ. పెద్దపల్లి లోకసభ పరిధిలోని ఓ ప్రజలారా మీ విలువైన ఓటును ఆలోచించి మీకు మునుముందు ప్రజాసేవలో ఉండే భవిష్యత్తు రాజకీయ వారసులకు వెయ్యాలని కోరుతున్నాము.

## మంథని డివిజన్ పరిధిలోని పేద ప్రజల ప్రజా పంపిణీ బియ్యం దొంగ రవాణా,



**మంథని (ప్రశ్న న్యూస్)** మంథని పట్టణంలోని మిట్ట మధ్యాహ్నం జనసంచారము కలిగినటువంటి కూడలిలో పేద ప్రజలకు పంపిణీ చేయాల్సిన రేషన్ బియ్యాన్ని దాదాపు 40 క్వింటాల్ల రేషన్ బియ్యంను నంబర్ ప్లేట్ లేని డీసీఎం వ్యాన్ లో తరలిస్తూ దొరికినారు. పట్టపగ్గాలు లేని దొంగ రవాణా చేస్తున్నా ఎవరు పట్టించుకోని వైనాన్ని కండ్లకు భూతద్దం లాగా కనిపిస్తున్న అధికారులు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారు. ఈ రేషన్ బియ్యం వ్యవహారంపై జిల్లా సివిల్ సప్లై అధికారి, ఆర్డీవో,ఎమ్మార్వో, ఈ బియ్యం దొంగ రావాన ఎవరి కన్ను సన్ననలో జరుగుతుందో పేద ప్రజలకు అర్థం కావడం లేదు ఈ తతంగమంతా ప్రజా పాలన ప్రభుత్వంలో జరగడం ఆశ్చర్యకరమని ప్రజలు రకరకాలుగా చర్చించుకుంటున్నారు. ఈ రేషన్ బియ్యం దొంగ రవాణాలో డీలర్లు అధికారులు కుమ్మక్కై ఎన్ని రోజుల నుండి జరుగుతున్నాయో ప్రజలకు అర్థం కావడంలేదు. ఇలాంటి వ్యవహారాలు నడుపుతున్న రేషన్ డీలర్లు, రేషన్ బియ్యం సప్లై చేస్తున్న అధికారులు కోట్లకు పడగలెత్తుతున్నారు. అయినా ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడంలేదు. ఈ రేషన్ బియ్యం దొంగ రవాణాను నడిపిస్తున్న దొంగల ముఠాను గుట్టు రట్టు చేయాల్సిందిగా. చేసినట్లయితే ఎవరి బాగోతాలేందో. బయటపడతాయని ప్రజలు అనుకుంటున్నారు ఈ రేషన్ బియ్యం సరిహద్దులు దాటిపోతున్నాయి. పోతున్నాయి ఇట్టి రేషన్ డీలర్, వ్యాన్ యజమాని రాజకీయ నాయకుల అండదండలతో రేషన్ బియ్యం సప్లై జరుగుతుందని ఇట్టి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను ప్రజలు కోరుతున్నారు.

## శ్రీ రంగనాథ స్వామి దేవాలయంలో ఘనంగా ఉగాది ఉత్సవ వేడుకలు

- ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపన్ పల్లి గ్రామంలో గల శ్రీ రంగనాథ స్వామి దేవాలయంలో శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా జరిగిన ఉగాది ఉత్సవ వేడుకలలో స్థానిక కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ఉగాది పర్వదినం పురస్కరించుకుని శ్రీ రంగనాథ స్వామి దేవాలయంలో ఉగాది ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగినాయి అని, నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు, అదేవిధంగా షడ్రుచుల సమ్మేళనం సంబరాల సూర్యోదయం భవితల పంచాంగ శ్రవణం వసంత కోయిల గానంతోపాటు వచ్చేదే తెలుగు వారి పండగ ఉగాది.ఈ నూతన తెలుగు సంవత్సరంలో మీ యొక్క జీవితం కొత్త ఆశలు, ఆశయాలు, ఆలోచనలతో నవ వసంతం ఆనందమయం కావాలని ఆశిస్తూ శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజానీకానికి, తెలుగు ప్రజలందరికి శ్రీ క్రోధి నామ సంవత్సర 2024-25, సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రంథలాయ డైరెక్టర్ గణేష్ ముదిరాజు, బీఆర్ఆస్ పార్టీ నాయకులు మంత్రిప్రగడ సత్యనారాయణ, అనిల్, రాజు ముదిరాజు, శ్రీశైలం, వినోద్, మల్లేష్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఉద్యోగులకు నేటి వరకు అందని జీతాలు

సత్యనారాయణ రెడ్డి - తెలంగాణ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు

- ప్రభుత్వం మారిన మారని ఉద్యోగుల బ్రతుకులు
- జీతాలు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నవైద్యవిధాన పరిషత్ ఉద్యోగులు
- కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు రాని జీతాలు
- నిధులు లేక ప్రభుత్వాసుపత్రుల్లో నిలిచి పోతున్నవైద్యసేవలు
- తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆద్వర్యంలో ఆందోళనలకు కార్యచరణ



**హిమాయత్ నగర్ (ప్రశ్న న్యూస్)** ఏప్రిల్ నెల ప్రారంభమై రెండు వారాలు గడుస్తున్నను తెలంగాణ వైద్యవిధాన పరిషత్ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం నేటి వరకు జీతాలు జమ చేయాలేదని తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ (ఎచ్ - 1725) రాష్ట్ర అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి మండి పడ్డారు. జీతాలపై ఆధారపడి రోజులు గడిపే ఉద్యోగులు నెల రోజులు పనిచేస్తు ఒకటవ తేదికోసం లెక్క లేసుకుంటుంటారని తీర ఒకటవ తేదీన జీతాలు జమకాక పోవడంతో గుట్టుగా సాగుతున్న కుటుంబాలు రోడ్డున పడుచున్నాయని ఆవేధన వ్యక్తం చేసారు. దీనికితోడు తెలుగు వారికి అత్యంత ప్రధానమైన ఉగాధి పండగ రావడంతో ఉధ్యోగుల పరిస్థితి "మూలిగే నక్కపై తాటికాయ" పడిన చందంగా మారింది. రాష్ట్ర వైద్యారోగ్య శాఖలోని వైద్య విధాన పరిషత్ విభాగంలో ప్రభుత్వ ఉద్యోగులుగా విధులు నిర్వర్తిస్తున్న వారికి ప్రతినెల సరైన సమయానికి జీతాలు అందక నానా అవస్థలు పడుతు ఏప్రిల్ నెల జీతం ఎప్పుడొస్తుందో తెలియక అయోమయంలో ఉన్నారని అన్నారు. ప్రతి నెల ఒకటవ తేదీన రావాల్సిన జీతాలు పదవ తేదీ దాటినను నేటి వరకు అందక తప్పని స్థతిలో అప్పులు చేయాల్సిన పరిస్థితులు దాపురించాయని ఆవేదన వ్యక్తం చేసారు. దీనిపై ప్రభుత్వంగాని, ఉన్నతాధికారులు గాని కనీసం స్పందించక పోవడంతో ఉద్యోగుల పరిస్థితి "పెనం పై నుండి పోయ్యాలో" పడ్డట్టైందని విమర్శించారు. ప్రభుత్వ మారితే తమ బ్రతుకులు మారతాయని కలలుగన్న ఉద్యోగులకు కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలోను కళ్ళలో కన్నీళ్ళు ఆగడంలేదు. ఉద్యోగులు కొత్త ప్రభుత్వంపై ఎన్నో ఆశలను పెట్టుకున్నారని, ప్రభుత్వం వచ్చి వంద రోజులు దాటినను ఉద్యోగుల సమస్యలపై ఉసేత్తడం లేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. అలాగే రాష్ట్ర వైద్యారోగ్య శాఖలో ఎన్.ఎచ్.ఏం ఆధీనంలో పనిచేస్తున్న కాంట్రక్ట్, అవుట్ సోర్సింగ్ సిబ్బందికి రెండు నెలల నుండి జీతాలు అందడం లేదని, నెలల పాటు జీతాలు చెల్లించకుంటే ఈ చిరుద్యోగుల పరిస్థితేంటో ప్రభుత్వ పెద్దలు ఆలోచించాలని కోరారు. ఉద్యోగులకు ఒకటవ తేదీననే జీతాలు చెల్లిస్తామని చేప్పిన ప్రభుత్వం తెలంగాణ వైద్యవిధాన పరిషత్ సిబ్బందికి నేటి వరకు జీతాల చెల్లింపులు జరపలేదని దీనిపై ఆందోళనలు చేపట్టేందుకుగను తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆర్వర్యంలో కార్యచరణ సిద్ధంచేస్తున్నట్లు సత్యనారాయణరెడ్డి తెలిపారు.

## కాంగ్రెస్ సర్కార్‌లోనే అక్రమంగా ఇసుక తరలిస్తున్నారు

- నిరాధార ఆరోపణలు చేసి ప్రజల నుంచి దూరం చేసిండ్లు
- వంద రోజుల కాంగ్రెస్ పాలనపై ప్రజలు ఆలోచించాలే
- ప్రజల కోసమే పని చేశా నాపక్షాన ప్రజలే ప్రశ్నించాలే
- గన్‌మెన్‌లో పోయిన వెంటనే నాపై దాడులు చేస్తరు
- ప్రెస్‌మీట్‌లో జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్



**మంథని( ప్రశ్న న్యూస్)** పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం ఎమ్మెల్యేగా, జెడ్పీ చైర్మన్‌గా పని చేసిన. తనపై కాంగ్రెస్ నాయకులు లేని పోని ఆరోపణలు చేశారని, ఈ ప్రాంతంలోని ఇసుక క్వారీలు, లారీలన్నీ తనవేనని బదనాం చేశారని, ఇసుక క్వారీలు, లారీల ఆధారాలు చూపించాలని జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ డిమాండ్ చేశారు. బుధవారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజల ఆశీర్వాదంలో ఒకసారి ఎమ్మెల్యేగా, మరోసారి జెడ్పీచైర్మన్‌గా పదవీ బాధ్యతలు నిర్వహించానని, ఆనాడు ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత హైదరాబాద్‌కు మకాం మార్చకుండా ఇక్కడే ఉంటూ ప్రజలతో కలిసి వారికి తనవంతు సేవలు అందించానని అన్నారు. ప్రజలకు సేవ చేయడాన్ని జీర్ణించుకోలేని కాంగ్రెస్ పార్టీ నాయకులు నాటి నుంచి మొన్నటి వరకు తనపై అసత్యపు ఆరోపణలు చేశారని అన్నారు. ఈ ప్రాంతంలో నడుస్తున్న ఇసుక క్వారీలన్నీ తనవేనని, లారీలన్నీ తనవేనని ప్రచారం చేసి ప్రజలను మభ్యపెట్టారని అన్నారు.ఆనాడు బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్న లారీలే ఇప్పుడు నడుస్తున్నాయని, ఆనాడు ఇసుక క్వారీలు, ఇసుకకు సంబంధించి డబ్బులు ప్రభుత్వ ఖజానాకు చేరేవని, కానీ ఈనాడు అక్రమ ఇసుక రవాణా జరుగుతోందని అన్నారు. ఇటీవలి కాలంలో భూపాలపల్లి జిల్లా మహాదేవ్‌పూర్, కాటారం, మంథని, ముత్తారం మండలాల్లోని ఇసుక క్వారీల నుంచి అక్రమంగా తరలివెళ్లున్న అనేక లారీలను పోలీసులు పట్టుకుని కేసులు నమోదు చేస్తున్నారని ఆయన అన్నారు. అక్రమ ఇసుక రవాణా ఏ ప్రభుత్వం,ఎవరి హయాంలో జరుగుతుందో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. ఆనాడు తనపై అసత్య ప్రచారం చేశారని, ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో తనపై చేసిన ఆరోపణలను ఎందుకు రుజువు చేయడం లేదని ప్రశ్నించారు. కేవలం ప్రజలను తప్పుదోవ పట్టించి తనను దూరం చేయాలన్నదే కాంగ్రెస్ నాయకుల లక్ష్యమన్నారు. కాంగ్రెస్ పార్టీని నమ్మి అధికారం అప్పగిస్తే వంద రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసిందో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. ఎమ్మెల్యేగా జెడ్పీ చైర్మన్‌గా తాను ఈ ప్రాంత ప్రజల కోసమే పనిచేశానని, మొట్టమొదటి బీసీ బిడ్డగా అవకాశం వస్తే ఈ ప్రాంతంలోనిపేదవర్గాలకు మేలు చేయాలని తాపత్రయపడ్డానని అన్నారు.

నిరాధారమైన ఆరోపణలు చేసి ప్రజల నుంచి దూరం చేసిన కాంగ్రెస్సోళ్లను ప్రశ్నించాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని, మంథని నియోజకవర్గ ప్రజలు తన పక్షాన కాంగ్రెస్ నాయకులను ఆధారాలు చూపించాలని డిమాండ్ చేయాలన్నారు. ఇసుక క్వారీలు, లారీలో కోట్లు సంపాదిస్తున్నాడని, బదనాం చేశారని, కానీ మంత్రి అక్కడ, క్వాడర్ ఇక్కడ వసూళ్లు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. 2018, 2023లో కోట్లాది రూపాయలు ఖర్చు చేసి అధికారం చేజిక్కించుకున్న కాంగ్రెస్ నాయకులు రాబోయే ఎన్నికల వరకు ఎదురు లేకుండా చేయాలని కుట్రలు చేస్తున్నారని, రాబోయే రోజులు మంథని నియోజకవర్గంలో ఎవరిని ఎదుగనీయకుండా చేయడంతో పాటు ఎదిగిన తనను ఖతం చేయాలని చూస్తున్నారని ఆయన వాపోయారు. తన గన్‌మెన్‌లు పోయిన వెంటనే తనపై దాడులు చేస్తారని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికైనా ప్రజలు చైతన్యవంతులై తనపై చేసిన ఆరోపణలకు ఆధారాలు చూపించాలని కాంగ్రెస్సోళ్లను ప్రశ్నించాలని ఆయన కోరారు.

## హత్యా..? ఆత్మహత్య..?







**తాడేపల్లి** బ్రహ్మానందపురం ఫారెస్ట్ లో మృతదేహం కలకలం రేపింది. ఎయిమ్స్ రోడ్డులోని ఫారెస్ట్ లో చెట్టుకు వేలాడుతున్న గుర్తుతెలియని యువకుడి మృతదేహాన్ని వాకర్స్ గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఆత్మహత్యకు పాల్పడిన యువకుడు నార్త్ ఇండియాకు చెందిన వ్యక్తిలా ఉన్నాడని యువకుడిని హత్య చేసి చెట్టుకి ఉరివేసి ఉండొచ్చని భావిస్తున్నారు.

## ప్రపంచ హోమియో దినోత్సవ వేడుకలు

**ఏలూరు** ప్రపంచ హోమియో దినోత్సవంలో భాగంగా బుధవారం నాడు ఏలూరు హోమియో క్లినిక్ లో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా డా క్రిష్టియన్ ఫెడ్రిక్ శామ్యూల్ హానిమన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. హోమియో చికిత్స ప్రత్యేకతలపై అవగాహన, ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో డా జి రఘునాథ్ (యూనాని) డా కె ఎల్ సుభద్ర ( అయుర్వేద) హోమియో కంపౌండర్ బ్రహ్మానందం, ఆర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుల, శాస్త్రవేత్తల సేవలు చిరస్మరణీయం

- సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి
- స్వాతంత్ర సమరయోధులు మొరార్జీ దేశాయి వర్థంతి,



హోమియోపతీ పితామహుడు శామ్యూల్ హానిమన్ జయంతి సందర్భంగా డోన్ పట్టణం లో సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి ఆధ్వర్యం లో స్వాతంత్ర్య సమరయోధులు మొరార్జీ దేశాయి వర్థంతి సందర్భంగా మరియు హోమియోపతీ పితామహుడు శామ్యూల్ హానిమన్ జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘణంగా నివాళులు అర్పించారు.వారిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త పి. మహమ్మద్ రఫి మాట్లాడుతూ మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలిపారు

## ఛత్తీస్ ఘడ్‌లో బస్సు బస్ ప్రమాదం..

- 12 మంది మృతి



**రాయ్‌పూర్** ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం దుర్గ్ జిల్లాలో బస్సు ప్రమాదం జరిగింది. 45 అడుగుల మట్టి గనిలో బస్సు పడిపోయింది. ఘటనలో 12 మంది మృతి చెందారు. మరికొంతమందికి గాయాలు అయ్యాయి. డిస్టిలరి సంస్థలో విధులు నిర్వహించుకుని ఇంటికి వెళ్తున్నప్పుడు ప్రమాదం జరిగింది. ప్రమాద సమయంలో బస్సులో మొత్తం 30 మంది ప్రయాణికులు వున్నారు. ఘటనపై రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ప్రధాని మోడీ దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు.

## స్ట్రాంగ్ రూములను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**పామర్రు** పామర్రు మార్కెట్ యార్డులో ఈవీఎంస్ భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్ ను కలెక్టర్ డీకే బాలాజీ పరిశీలించారు. స్ట్రాంగ్ రూము వద్ద భద్రత ఏర్పాట్లు సరిగా లేకపోవడంపై అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసారు. , ఇప్పటికైనా సంబంధిత అధికారులు భద్రత ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశాల జారీ చేశారు. పామారు రిటర్నింగ్ ఆఫీసర్ పై కలెక్టర్ బాలాజీ మండిపడ్డారు. ఎన్నికల సమీపిస్తున్న సమయంలో భద్రత చర్యలో లోపాలు ఉంటే అధికారులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు....

## తిరుచానూరు శ్రీపద్మవతి అమ్మవారి సేవలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి

**తిరుపతి** తిరుచానూరులొ వెలసిన శ్రీ పద్మావతి అమ్మవారిని సుప్రీంకోర్టు న్యాయమూర్తి సంజయ్ కరోల్ బుధవారం దర్శించుకున్నారు.

వారికి ఆలయం వద్ద డిప్యూటీ ఈవో గోవింద రాజన్, ఏఈవో రమేష్, సూపరింటెండెంట్ మధు, ఏవిఎస్వో సతీష్, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్న వారికి ఆలయాధికారులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు

## వరంగల్‌లో ఉపాధ్యాయిని ఆత్మహత్యాయత్నం

**వరంగల్ :** వరంగల్ జిల్లా ఖానాపురం మండలం బుధరావుపేట శివారులోని మోడల్ స్కూల్లో పని చేస్తున్న ఉపాధ్యాయురాలు హరిక ఆత్మహత్యాయత్నం చేసింది.

తోటి ఉపాధ్యాయుల వేధింపుల వల్లే ఆత్మహత్యకు పాల్పడిందంటున్న బంధువులు ఆరోపిస్తున్నారు. దోమల రాకుండా ఉండేందుకు ఉపయోగించే లిక్విడ్‌ను తాగి ఆత్మ హత్యయత్నానికి ప్రయత్నించింది. ప్రస్తుతం నర్సంపేటలోని ఆస్పత్రిలో ఉపాధ్యాయురాలు హారిక చికిత్స పొందుతున్నారు. ఆమె ఆరోగ్యం నికడగానే ఉంది.

## సంయుక్త కార్యనిర్వహణాధికారిణి స్వాగతం పలికిన తితిదే ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్

**తిరుపతి** తితిదే సంయుక్త కార్యనిర్వహణాధికారి (హెచ్ అండ్ ఈ) గా పదవీ బాధ్యతలు చేపట్టిన ఓ.గౌతమి ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియచేసిన తితిదే ఎంప్లాయిస్ బ్యాంకు మరియు తితిదే ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చీర్ల కిరణ్, ఉపాధ్యక్షులు సునీల్ కుమార్ యాదవ్, ప్రధాన కార్యదర్శి శ్రీహరి, కోశాధికారి రేఖ, సభ్యులు పెరుమాల్, మురుగన్, మునీంద్ర, వెంకటేశ్వర బాబు, జల్లా శివ, తులసమ్మ, సారిక, ధరణి కుమార్, తేజేశ్వర్ రెడ్డి, రవి కుమార్, యుగంధర్ రెడ్డి, ఈశ్వర్ నాయక్,వినోద్, హరిహర ప్రసాద్, శ్రీ బాబు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియచేసారు.

## మారెళ్ల గ్రామంలో త్రాగునీటి నీటి కష్టాలు

**తుగ్గలి** తుగ్గలి మండలం పరిధిలోని గల మారెళ్ల గ్రామంలో త్రాగు నీటి సమస్య అధికంగా ఉండడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఉదయం నుంచి పడిగాపులు కాచుకుని నీటి ట్యాంక్ దగ్గర వంతులు వారిగా బిందెలను పెట్టుకుని గంటల తరబడి వేచి ఉన్నా కనీసం నాలుగైదు బిందెలు నీరు కూడా దొరకకపోవడంతో గ్రామ ప్రజలు త్రాగునీరు కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గ్రామ ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామంలో నీటి సమస్య రోజురోజుకు తీవ్రతరం అవుతున్నా కూడా అధికారులు ఎవరూ పట్టించుకోవడంలేదని గ్రామ ప్రజలు తెలియజేస్తున్నారు.ఇప్పటికైన సంబంధిత అధికారులు,ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకుని నీటి సమస్యకు పరిష్కార మార్గం చూపాలని గ్రామ ప్రజలు తెలియజేస్తున్నారు.

## అళ్లగడ్డలో వాహనాల తనిఖీలు



**నంద్యాల** నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ పట్టణంలో రాబోయే శాసనసభ ఎన్నికల్లో భాగంగా ఆళ్లగడ్డ పట్టణ సీఐ రమేష్ బాబు, పట్టణ ఎస్సై నగీన తో పాటు కేంద్ర బలగాలు ,పాత బస్టాండు తదితర ప్రాంతాలు విస్తృతంగా వాహనాలు తనిఖీ చేశారు. అనంతరం రామలక్ష్మి కొట్టాల ఇతర ప్రాంతాల్లో కేంద్ర బలగాలతో కలిసి ఫ్లాగ్ మార్చ్ చేశారు. ఈ సందర్భంగా పట్టణ పట్టణంలోసిఐ రమేష్ బాబు మాట్లాడుతూ పట్టణంలో రాబోయే ఎన్నికల నేపథ్యంలో నేర చరిత్ర కలిగినఇతర ప్రాంతాల వారు పట్టణంలో సంచరించరాదని అలాగే పట్టణంలోని నేర చరిత్ర కలిగిన వారు కూడా జాగ్రత్త గా ఉండాలని అలా ఉండని వారిపై తగిన చర్యలు తీసుకుంటామని ఎన్నికల కోడ్ అమలులో ఉందని ఎన్నికల కోడ్ను ఉల్లంఘించరాదని పట్టణ సీఐ రమేష్ బాబు తెలిపారు పోలీస్ సిబ్బంది కోటేశ్వరరావు, బలరాం ,పట్టాభి, పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలి

**- అఖిల భారత రైతు కులీ సంఘం**



**కౌతాళం** పంచాయితి అదికారులు మరియు నాయకులు ఎండాకాలాన్ని దృష్టిలో వుంచుకొని ముందు జాగ్రత్త పడకుండా అదికారుల నిర్లక్ష్యముతో తాగునీరు సమస్యను తీర్చు లేక పోతున్నారనీ అఖిలభారత రైతు కూలి సంఘం అధ్యక్షులు నాగేంద్రప్ప ఉపాధ్యక్షులు రమేష్ ప్రధాన కార్యదర్శి జగదీష్. మండి పడ్డారు.బుధవారం మండల కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ పెద్ద, పెద్ద పట్టణాల్లో 3. 4 రోజుల కొకసారి వదులుతున్నారనీ. మండల కేంద్రమైన కేతాళంలో 8,10 రోజుల కొకసారి వదులుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. అందరికీ త్రాగు నీరు దొరకడం లేదు. ఎన్నికలు సమిపిస్తున్న తరుణంలో త్రాగు నీటి సమస్యను పరిష్కరించకపోతే ప్రజలు ఓట్లు ఎలా వేస్తారని అదికారులు , సర్పంచ్లు వెంటనే తాగనీటి సమస్యను పరిష్కరించాలనీ కోరారు. గ్రామాల్లో కూడా తాగునీటి సమస్య తీవ్రంగా వుంది. కావున మండలములోని అన్ని గ్రామాలలో త్రాగు నీటి సమస్యను పరిష్కరించాలి. లేనిచో ఓటు అనే ఆయుధముతో ప్రజలు ప్రభుత్వానికి బుద్ధిచెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి హనుమంతు కార్యదర్శి ఉలిగయ్య ఉన్నారు.

## నేటి నుండి మండల వ్యాప్తంగా టిడిపి ఆధ్వర్యంలో శంఖారావం,జయహో బీసీ కార్యక్రమాలు

**- టిడిపి మండల అధ్యక్ష ఉపాధ్యక్షులు తిరుపాల్ నాయుడు,వెంకటరాముడు చౌదరి**



**తుగ్గలి** పత్తికొండ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కేఈ శ్యాంబాబు ఆదేశాల మేరకు కూటమి సభ్యుల సమక్షంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తల ఆధ్వర్యంలో శంఖారావం (సూపర్ సిక్స్) కార్యక్రమం,జయహో బిసి కార్యక్రమాలను 11వ తేదీ నుండి 17వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు మండల అధ్యక్షులు తిరుపాల్ నాయుడు, ఉపాధ్యక్షులు వెంకట్రాముడు చౌదరి తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూపర్ సిక్స్ కార్యక్రమంలో భాగంగా ప్రతిరోజు ఉదయం 11వ తేదీన బొందిమడుగుల,నల్లగుండ్ల గ్రామాలలో,12వ తేదీన జొన్నగిరి, చిన్న జొన్నగిరి దేశాయి తాండ గ్రామాలలో,13వ తేదీన ఉప్పర్లపల్లి,సూర్య తాండ,మీటే తాండ, బాట తాండ గ్రామాలలో, 14వ తేదీన కడమకుంట్ల,రోల్లపాడు,రోళ్ళపాడు తాండ, ఎల్లమ్మ గుట్ట తాండ గ్రామాలలో,15వ తేదీన అమినాబాద్,గిరిగెట్ల గ్రామాలలో,16వ తేదీన జొన్నగిరి,కొత్తపల్లి గుడిసెలు గ్రామాలలో,17వ తేదీన జాప్ల తాండ,లక్ష్మి తాండ,సిజి తాండ, మిద్దె తాండ గ్రామాలలో పర్యటించడం జరుగుతుందని వారు తెలియజేశారు. అదేవిధంగా జయహో బిసి కార్యక్రమంలో భాగంగా ప్రతిరోజు సాయంత్రం 11వ తేదీన మారేళ్ళ గ్రామం,12వ తేదీన జొన్నగిరి గ్రామం,13వ తేదీన పగిడిరాయి గ్రామం,15వ తేదీన తుగ్గలి గ్రామం,16వ తేదీన రాతన గ్రామాలలో కూటమి సభ్యుల ఆధ్వర్యంలో బీసీ డెకరేషన్ సభలను నిర్వహిస్తున్నట్లు వారు తెలియజేశారు.కావున ఈ కార్యక్రమానికి మండల పరిధిలోని గల కూటమి పార్టీలకు సంబంధించిన నాయకులు, కార్యకర్తలు,భూత్ ఇన్చార్జులు,క్లస్టర్ ఇంచార్జీలు, రైతులు,ప్రజా ప్రతినిధులు,యువకులు మరియు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని టిడిపి మండల అధ్యక్ష ఉపాధ్యాయులు తిరుపాల్ నాయుడు, వెంకట్రాముడు చౌదరిలు తెలియజేశారు.

## మాపై గిట్టని వారు కల్లుపై నిందలు వేస్తున్నారు

**- ఈడిగ నాగరాజు**

**- ఈత చెట్లు కాలలేదు! కాలింది పైనున్న ఈత మట్టలు మాత్రమే**

**- ఈత చెట్లు కాలిన కల్లు వస్తుందని గుర్తించాలి**



**కౌతాళం** మాపై గిట్టనివారు కల్లుపై నిందలు వేస్తూ అసత్య ప్రచారాలు చేస్తున్నారని చెట్లు కాలిన వాటి నుంచి కల్లు వస్తుందని ఈడిగి నాగరాజు పేర్కొన్నారు. బుధవారం కల్లు వీధుల్లో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ కల్లుపై నిందలు వేస్తున్నారని అసత్య ప్రచారాలు ప్రచారం చేయడం తగదు అని కల్లు కార్మికులు 30 కుటుంబాల వరకు కల్లు దుకాణాలపై ఆధారపడ్డాయని అసత్య ప్రచారాలు వల్ల వారు రోడ్డున పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కల్లు విధుల్లో 5 ఎకరాల్లో 3600 చెట్లు ఉండగా వాటి నుంచి 1000 లీటర్ల వరకు కల్లు వస్తుందని ఆరోపించారు. ఏదో అనారోగ్యం వల్ల చనిపోతే కల్లు తాగి చనిపోవడం చెప్పడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. అసత్య ప్రచారాలు మాని కల్లు వీధుల్లో వచ్చి చూడాలని కోరారు. తప్పుడు మెసేజ్లు పెట్టడం తగదని పేర్కొన్నారు. కల్లును ప్రతి ఒక్కరూ ఆహ్వానించవచ్చని చిన్న పిల్లలు పెద్ద పిల్లలకు తట్టువేస్తే కల్లునే తాపుతారని గుర్తు చేశారు. కెమికల్స్ కలుపుతారని ఆరోపణలు అసత్యమని తెలిపారు. గత 20 సంవత్సరాలుగా కల్లు వీధుల్లో చెట్ల సంరక్షణ పనిచేస్తున్నానని 20 సంవత్సరాలుగా కల్లు తాగుతూనే ఉన్నానని ఎలాంటి అనారోగ్యానికి గురి కాలేదని మంచి ఆరోగ్యంగా ఉన్నానని మేస్త్రి తెలిపారు. ఈ వేసవి కాలంలో కళ్ళు తాగడం వలన కడుపులో చల్లదనం ఆకలి మంచిగ నిద్ర ఆరోగ్యం గ ఉంటారని తెలిపారు. ఈత చెట్లు కాలింది వంద చెట్లు వరకు ఉంటాయని అయినా వాటి నుంచి కల్లు తీస్తున్నామని తెలిపారు. కాలింది చెట్టుపై ఉన్న ఎండిపోయిన మట్టలు మాత్రమేనని గుర్తుకు చేశారు.

## హనుమంత వాహనంపై శ్రీరాముడి తేజసం

**తిరుపతి :** తిరుపతి శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరవ రోజు బుధవారం ఉదయం 8 గంటలకు స్వామివారు హనుమంత వాహనంపై అభయమిచ్చారు.
గజరాజులు, వృషభాలు, అశ్వాలు ముందు కదులుతుండగా, భజన బృందాలు కోలాటాలు ఆడుతుండగా స్వామివారు ఆలయ నాలుగు మాడవీధుల్లో విహరించారు.త్రేతాయుగంలో రామభక్తునిగా, భగవద్భక్తులలో అగ్రగణ్యుడుగా ప్రసిద్ధిగాంచిన వాడు హనుంతుడు. హనుమంతుడు తనను సేవించే భక్తులకు ఆత్మోన్నతిని ప్రసాదిస్తున్నాడు.అనంతరం ఉదయం 10.30 గంటల నుండి శ్రీ సీతాలక్ష్మణ సమేత శ్రీకోదండరాములవారి ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం వేడుకగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు, చందనంలతో అభిషేకం చేశారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కాపులకు పెద్ద పీట..

**- పుట్టింటికి సేవ చేసుకునే అవకాశాన్ని నాకు కల్పించారు..**

**- సేవ చేసేవారిని గెలుపించుకోవాలి..**

**- కాపు ల ఆత్మీయ సమావేశంలో బొత్స ఝన్సీ ..**

ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి కాపులకు పెద్ద పీట వేశారని వైస్సార్సీపీ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ లక్ష్మి అన్నారు. బుధవారం ఉత్తర నియోజకవర్గం పరిధిలోని ఒక హోటల్ లో కాపు ల ఆత్మీయ సమావేశానికి ఆమె తో పాటు ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కెకె రాజు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టింటికి సేవ చేసుకునే అవకాశాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాకు కల్పించారన్నారు. కాపు సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కట్టుబడి ఉన్నారని కాపులకు సముచిత స్థానం కల్పించిన ఘనత ముఖ్యమంత్రి వైస్ జగన్మోహన్ రెడ్డికే చెందుతుందన్నారు. పార్లమెంటుకు సంబంధించి ఐదు స్థానాలను కాపు సామాజిక వర్గానికే కేటాయించిన ముఖ్యమంత్రి వైస్ జగన్మోహన్ రెడ్డి కాపు నేస్తం నుండి ఆర్థికంగా వెనుకబడిన కాపులకు అండగ నిలిచారన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో సేవ చేసేవారిని గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్న ఆమే ఓటు హక్కును సమర్థవంతంగా వినియోగించుకోవాలని సమర్థవంతమైన నాయకున్ని ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. ఎంపీ గా తాను ఎన్నికైతే విశాఖ ప్రజల అభివృద్ధికి నిత్యం పాటుపడతనని అన్నారు.ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కెకె రాజు మాట్లాడుతూ విశాఖ కార్పొరేషన్ ఎన్నికల్లో నలుగురు కాపు సోదరులకు సీఎం జగన్ అవకాశం కల్పించారన్నారు. పెద్దల ఆశీస్సులతో సీఎం జగన్ సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించానని అన్నారు. ఈ ఐదేళ్లలో ఇన్ అర్బిట్ మాల్, రహేజా వంటి సంస్థల పెట్టుబడులు వచ్చాయని నియోజక వర్గంలో 14 వందల కోట్లు పెట్టుబడును తీసుకొని రావడం జరిగిందని ఆయా సంస్థల పనులు పూర్తయితే 2 వేల మందికి ఉపాధి అవకాశం కల్పించవచ్చు నని అన్నారు. విశాఖ పరిపాలన రాజధాని ఐతే పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు. టీడీపీ హయాంలో 1995 నుండి 2004 వరకు ఉత్తరాంతలలో ఎటువంటి అభివృద్ధి కి నోచుకోలేదని చంద్రబాబు అప్పటికి అమరావతి జపం చేస్తూనే ఉన్నారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో ఉత్తరాంధ్రకు సముచిత స్థానం లభించిందన్నారు. అంతకుముందు కాపుల అబివృద్ధికి శరమిస్తున్న కాపు కుల ప్రతినిధులను బొత్స ఝన్సీ, కెకె రాజు సన్మానించారు.

కార్యక్రమంలో వైసీపీ జిల్లా అధ్యక్షులు కోలా గురువులు, టీ.చంద్రమౌలేశ్వర రావు,బి ఎన్ మూర్తి,రాధాకృష్ణ, లంక భాస్కర్ రావు,జనపు రెడ్డి సత్య రావు వైస్సార్సీపీ జి వి ఎం సీ ఫ్లోర్ లీడర్ బానాలా శ్రీనివాస రావు, ఉష శ్రీ (కార్పొరేటర్ ) సేనా పతీ అప్పారావు, రవీంద్రనాధ్ ఠాగూర్, మూర్తి కార్పొరేటర్ , శేషు, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు వ్యాఖ్యలకు పేర్ని నాని కౌంటర్

**మచిలీపట్నం** తమ ప్రభుత్వం వచ్చాక వాలంటీర్లకు జీతం 10వేలకు పెంచుతాం అంటూ టీడీపీ అధినేత చంద్రబాబు చేసిన వ్యాఖ్యలకు మాజీ మంత్రి పేర్నినాని కౌంటర్ ఇచ్చారు. వాలంటీర్ల వ్యవస్థను నాశనం చేద్దామనుకున్న చంద్రబాబు నేడు వాలంటీర్లపై కల్లబొల్లి ప్రేమ ఒలకపోస్తున్నారని పేర్నినాని మండిపడ్డారు. చంద్రబాబు కుటిల వాగ్దానాలను ఎవరు నమ్మరు అని ఆయన అన్నారు. ప్రజల్లో తిరుగుబాటు రావడంతోనే వాలంటీర్ల విషయంలో చంద్రబాబు యూటర్న్ తీసుకున్నారని కామెంట్ చేశారు.

## కారును తగలపెట్టిన దుండగులు

**కుప్పం** చిత్తూరు జిల్లా కుప్పం గుడిపల్లి మండలం మద్రిమానుకొత్తూరు వద్ద గుర్తు తెలియని యువకులు రోడ్డుపై కారును పెట్రోల్ పోసి తగలబెట్టిన సంఘటన చోటు చేసుకుంది. బైక్ ను కారు ఢీ కొట్టిన ప్రమాదంలో ఇద్దరికి గాయాలు కాగా, ప్రమాదం జరిగిన సందర్భంగా ఏర్పడిన ఘర్షణలో కారును ధ్వంసం చేసి పెట్రోల్ పోసి నిప్పు పెట్టారని సమాచారం. ఘటనపై గుడిపల్లి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు పోలీసుల విచారణలో తెలియాల్సి ఉంది.

## వివేకం సినిమా చూసి ఓట్లు వేయండి

**- మైదుకూరు తెలుగుదేశం అభ్యర్థి పుట్ట సుధాకర్ యాదవ్‌కు తన సంపూర్ణ మద్దతు**

**- మాజీ మంత్రి సీనియర్ రాజకీయ నాయకుడు డిఎల్ రవీంద్రారెడ్డి**

**బద్వేలు** వివేకం చిత్రం చూసి ఆ తర్వాత ఓటర్లు ఓట్లు వేయాలని మాజీ మంత్రి డిఎల్ రవీందర్ రెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు సీనియర్ రాజకీయ నాయకుడు మాజీ మంత్రి అయినా ఆయన కడప జిల్లా కాజీపేటలో తన ఇంట్లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు తాను మైదుకూరు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పుట్ట సుధాకర్ యాదవ్ కు తన సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు కడప పార్లమెంట్ వైయస్సార్ కాంగ్రెస్ అభ్యర్థి అవినాష్ రెడ్డికి తాను మద్దతు ఇవ్వడం లేదని తెలిపారు వివేకం చిత్రం చూసి ఆ తర్వాత ఓట్లు వేయమని తన వద్దకు వచ్చిన వారికి చెబుతున్నట్లు మాజీ మంత్రి తెలిపారు రాష్ట్రంలో తెలుగుదేశం బిజెపి జనసేన కూటమి అధికారంలోకి వస్తుందని ఆయన తెలిపారు నారా చంద్రబాబు నాయుడు పద్ధతిగల నాయకుడని ప్రజలకు మేలు చేస్తారన్న పూర్తి నమ్మకం తనకు ఉందని తెలిపారు మైదుకూరు వైకాపా అభ్యర్థిగా పోటీ చేస్తున్న రఘురాం రెడ్డి ఓట్లు వేయవద్దని తెలుగుదేశం అభ్యర్థి పుట్ట సుధాకర్ యాదవ్ కు ఓట్లు వేయాలని ఆయన కోరారు

## భక్తిశ్రద్ధలతో ఉగాది వేడుకలు

**మద్దికేర** మద్దికేర మండలం పెరవలి గ్రామంలో వెలసిన శ్రీభూదేవి రాజ్యలక్ష్మి సమేత శ్రీరంగనాథస్వామి వారి దేవాలయంలొ ఉగాది ఆస్థానం కార్యక్రమాన్ని ఆలయ కార్యనిర్వాహనాధికారి చంద్రశేఖర్ రెడ్డి,ఆలయ పాలకమండలి అధ్యక్షుడు దస్తగిరి గౌడ్ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు కోమండూరి రంగనాథాచార్యులు బృందం మంగళవారం వేకువఝామున శ్రీభూదేవి రాజ్యలక్ష్మి సమేత శ్రీరంగనాథస్వామి వార్ల మూలవిరాట్టులకు పంచాంభృత అభిషేకాదులు నిర్వహించి, నూతన పట్టువస్త్రాలు ధరింపజేసి, దివ్యాభరణాలతోను,వివిధ రకాల పూల మాలలతోను సుందరంగా అలంకరించి, అర్చనలు,ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉగాది పండుగ సందర్భంగా ఆలయానికి భక్తులు పోటెత్తారు.సాయంత్రం శ్రీభూదేవి రాజ్యలక్ష్మి సమేత శ్రీరంగనాథస్వామి వార్ల ఉత్సవమూర్తులు పల్లకిలో వేంచేసి మేళతాలాలతో గ్రామోత్సవం నిర్వహించారు. అనంతరం దేవస్థానం వారి ఆధ్వర్యంలో “శ్రీ క్రోధి” నామ సంవత్సరం ఉగాది పంచాంగంను గ్రామ పురోహితులు గిరి స్వామి చదివి భక్తులకు వినిపించారు.అనంతరం ఆలయ కార్యనిర్వాహనాధికారి చంద్రశేఖర్ రెడ్డి,ఆలయ పాలకమండలి దస్తగిరి గౌడ్ లు పురోహితులకు నూతన వస్త్రాలు ఇచ్చి సత్కరించారు. బుధవారం సాయంత్రం శ్రీభూదేవి రాజ్యలక్ష్మి సమేత శ్రీరంగనాథస్వామి వార్ల ఉత్సవమూర్తులు పల్లకిలో వేంచేసి మేళతాలాలతో పారువేట కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు కృష్ణారెడ్డి,చిన్న పక్కిరప్ప,జక్రప్ప, నాగన్న,పులికొండమ్మ,పద్మజ,పుష్పావతి, నాగవేణి,గ్రామానికి చెందిన పలువురు భక్తులు, రైతులు,పలువురు వర్తకులు,ఆలయ సిబ్బంది రఘు,నారాయణ,గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

### టెట్ 2024 దరఖాస్తు గడువు

## మరో 10 రోజులు పొడిగింపు

**హైదరాబాద్ :** టెట్ 2024 దరఖాస్తు గడువును పొడిగించింది తెలంగాణ ప్రభుత్వం. బుధవారంతో టెట్ దరఖాస్తు గడువు ముగియడంతో.. దరఖాస్తు చేసుకోని అభ్యర్థులకు మరో అవకాశం కల్పింది. మరో 10 రోజులు గడువును పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ నెల 20వ తేదీ వరకు గడువును పొడిగిస్తున్నట్లు ప్రకటించింది విద్యాశాఖ. ఈ నెల 11 నుండి 20వ తేదీ వరకు అప్లికేషన్ ఎడిట్ చేసుకోవడానికి అవకాశాన్ని కూడా కల్పించింది.మంగళవారం సాయంత్రం నాటికి మొత్తం 1,93,135 మంది దరఖాస్తు చేసుకున్నట్లు విద్యాశాఖ వెల్లడించింది. పేపర్ 1కు 72,771 దరఖాస్తులు రాగా..పేపర్ 2కు 1,20,364 వచ్చాయని తెలిపింది. ఇక, టెట్ పరీక్ష మే 20 నుంచి జూన్ 3వ తేదీ వరకు జరగనుంది. జూన్ 12న ఫలితాలను వెల్లడిస్తారు.

## ఈటెలపై కౌశిక్ ఫైర్

**కరీంనగర్ :** హుజురాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి బీజేపీ మాజీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ పై తీవ్ర ఆరోపణలు చేశారు. హుజురాబాద్ లో గత అసెంబ్లీ ఎన్నికల్లో చెల్లని రూపాయి మల్కాజ్ గిరిలో సార్వత్రిక ఎన్నికల్లో ఎట్లా చెల్లుతదని కౌశిక్ రెడ్డి ప్రశ్నించారు. హుజూరాబాద్, గజ్వేల్ ప్రజలనే కాకుండా అన్నం పెట్టిన కేసీఆర్ ను కూడా ఈటల రాజేందర్ మోసం చేసిండని కౌశిక్ రెడ్డి విమర్శించారు. ఇప్పుడు మల్కాజ్ గిరి ప్రజలను మోసం చేసేందుకు ఈటల ఇక్కడ పోటీ చేస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ మల్కాజ్ గిరి పార్లమెంటు నియోజకవర్గ సమావేశంలో కౌశిక్ రెడ్డి పాల్గొని మాట్లాడారు.తన అక్రమ ఆస్తులను కాపాడుకునేందుకే ఈటల ఇక్కడ పోటీ చేసేందుకు వచ్చాడు. దేవుడి బొట్టు కూడా పెట్టుకోని ఈటల రాజేందర్ దేవుడి గురించి మాట్లాడటం సిగ్గుచేటని అన్నారు. రాగిడి లక్ష్మారెడ్డి పక్కా లోకల్. చదువుకున్న ఆయనను గెలిపిస్తే ప్రజల సమస్యలను పార్లమెంట్ లో వినిపిస్తడు. బీఆర్ఎస్ కు కేసీఆర్, కేటీఆర్ ఉన్నారు. రేవంత్ రెడ్డి మన వెంట్రుక కూడా పీకలేడు. మల్కాజ్ గిరి ఎంపీగా ఐదేళ్లలో రేవంత్ రెడ్డి ఒక్కసారైనా ముఖం చూపించిండా. బీజేపీతో కుమ్మక్కై డమ్మీ అభ్యర్థి సునీతా మహేందర్ రెడ్డిని మల్కాజ్ గిరిలో నిలబెట్టిండు. హుజురాబాద్ లో ఈటల దగ్గర రూ.25 కోట్లు తీసుకొని రేవంత్ రెడ్డి ఆయనకు సహకరించిండు.పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఊహించని పరిణామాలు జరగబోతున్నాయి. పదేళ్లలో కేసీఆర్ చేసినంత అభివృద్ధిని ఎవరైనా చేశారా? ఈటల రాజేందర్ అనే వ్యక్తి మోసగాడు. హుజురాబాద్ లో ప్రజలు బుల్లెట్ దింపినట్లే.. మల్కాజ్ గిరి ప్రజలు కూడా ఆయనకు బుల్లెట్ దింపాలే” అని కౌశిక్ రెడ్డి మాట్లాడారు.2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఈటల రాజేందర్, కౌశిక్ రెడ్డి ప్రత్యర్థులుగా ఉన్న సంగతి తెలిసిందే. ఆ ఎన్నికల్లో కౌశిక్ రెడ్డి ఈటల రాజేందర్ పైన గెలుపొందారు. దాదాపు 17 వేల ఓట్ల మెజారిటీతో గెలిచారు. అంతకుముందు 2021లో జరిగిన హుజురాబాద్ ఉప ఎన్నికలో టీఆర్ఎస్ అభ్యర్థి గెల్లు శ్రీనివాస్ పై బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ భారీ ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. గత ఎన్నికల్లో హుజూరాబాద్ లో ఈటల ఓటమితో ప్రస్తుతం మల్కాజ్ గిరి నుంచి పోటీ చేయడానికి బీజేపీ అధిష్ఠానం అవకాశం కల్పించింది.

## నో ఏసీ క్యాబ్ క్యాంపెయిన్

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో ఈ మధ్య క్యాబ్‌ల వాళ్లు ఏసీ ఆన్ చేయడం లేదు. ఎందుకని అడిగితే ఓ నో ఏసీ క్యాంపెయిన్ గురించి చెబుతున్నారు. దీని గురించి వివరిస్తూ పోస్టర్లు కూడా క్యాబ్‌లకు తగిలిస్తున్నారు. ఏసీ వేయని అడగొద్దని తమకు రేట్లు గిట్టుబాటు కావడంలేదని అంటున్నారు. ప్రస్తుతం ఉబర్, ఓలా, రాపిడోలో అద్దెకు క్యాబ్‌లు తిప్పుతున్న డ్రైవర్లు ఏసీ లేకుండానే క్యాబ్‌లు రన్ చేస్తున్నారు. ఆయా సంస్థలు ఇస్తున్న రేట్‌లు చాలా తక్కువ ఉన్నాయని... ఏసీతో క్యాబ్ నడిపితే మైలేజీ తగ్గిపోతుందని అంటున్నారు. వేసవిలో కచ్చితంగా కిలోమీటర్‌కు ఇచ్చే రేట్ పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫామ్ వర్కర్స్ యూనియన్ ఈ క్యాంపెయిన్ మొదలు పెట్టింది. ఎవరైనా సరే క్యాబ్ బుక్ చేసుకుంటే ఏసీ ఆఫ్ చేసే సర్వీస్ ఇస్తున్నారు. ఏసీ ఆన్ చేయమని చెబితే ఎక్స్‌ట్రా రేట్ చెబుతున్నారు. రైడ్‌లో అలాంటివి లేవని వాదిస్తే... ఆయా సంస్థలు ఇస్తున్న రేట్‌కు ఏసీతో కారు నడిపితే ఏ మాత్రం గిట్టుబాటు కాదని అంటున్నారు.ప్రస్తుతం ఆయా సంస్థలు కిలోమీటర్‌కు పది నుంచి పన్నెండు రూపాయుల మాత్రమే ఇస్తున్నాయి. తాము ఏసీతో కార్లు నడిపితే కిలోమీటర్‌కు 16 నుంచి 18 రూపాయల వరకు ఖర్చు అవుతుందని అంటే సగానికిపైగా తాము నష్టపోవాల్సి వస్తుందని ఎఉఖచిజ సభ్యులు వాపోతున్నారు. అందుకే నో ఏసీ క్యాంపెయిన్ రన్ చేస్తున్నామన్నారు. కిలోమీటర్‌కు లెక్క కట్టే ఇస్తున్న ఉబర్, ఓలా, రాపిడో సంస్థలు తమ వాహనాల నిర్వహణకు, ఫ్యూయెల్ ఖర్చు కూడా ప్రొవైడ్ చేయడం లేదని అందుకే ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని అంటున్నారు. కొంతమంది వినియోగదారులు ఏసీ వేయాల్సిందేనంటున్నారు. మరికొందరు డ్రైవర్లతో వాగ్వాదానికి దిగుతున్నారు. ఇంకొందరు టిప్ రూపంలో ఏసీకి అయ్యే అమౌంట్ ఇస్తాం వేయాలని రిక్వస్ట్ చేస్తున్నారు.

# చెడ్డీగ్యాంగ్ లీడర్ లా రేవంత్

**హైదరాబాద్ :** కేసీఆర్ సిరిసిల్లలో వడ్ల బోనస్ గురించి మాట్లాడితే సీఎం రేవంత్ రెడ్డి చెత్త పదజాలంతో విమర్శిస్తున్నారని మాజీ మంత్రి హరీష్ రావు మండిపడ్డారు. " కేసీఆర్ డ్రాయర్ ఊడకొడ్తా అంటుండు రేవంత్ రెడ్డి.. నువు రాష్ట్ర ముఖ్యమంత్రివా లేదా చడ్డీ గ్యాంగ్ సభ్యుడివా " అని ప్రశ్నించారు. పటాన్ చెరువు మండలం రుద్రారం గ్రామ పరిధిలోని శ్రీ సిద్ది గణపతి దేవాలయం ఆవరణలో బీఆర్ఎస్ మెదక్ లోక్‌సభ ఎన్నికల ప్రచార రథాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డిపై విరుచుకుపడ్డారు. ఎలక్షన్స్ ముందు నోటితో తియ్యగా మాట్లాడిన రేవంత్ ఇప్పుడు నొసటితో వెక్కిరిస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ వాళ్లు గారడి మాటలు చెప్పారు. రేవంత్ రెడ్డి కేసీఆర్ పై తిట్ల పురాణం మొదలు పెట్టాడు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసింది..రేవంత్ రెడ్డి తిట్ల కోసమా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఫేక్ వార్తలు, లీకులతో దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. రైతులను పట్టించుకోలేదని చెప్పారు. వెంకట్రామిరెడ్డి పక్కా లోకల్.. తెల్లాపూర్‌లోనే నివాసం ఉంటారని పేర్కొన్నారు. వెంకట్రామిరెడ్డి అధికారిగా మెదక్ జిల్లా ప్రజలకు సేవ చేశారని తెలిపారు. మంచి మనిషి, పరిపాలన అనుభవం ఉండి ప్రజలకు అందుబాటులో ఉండే వెంకట్రామిరెడ్డిని గెలిపించాలని కోరారు. దుబ్బాక ప్రజలు బీజేపీ అభ్యర్థి రఘునందన్‌రావును చిత్తు చిత్తుగా ఓడించారు. పదేళ్ల బీజేపీ పాలనలో ప్రజలకు చేసింది ఏమిలేదన్నారు. భవిష్యత్తు అంతా బీఆర్ఎస్ పార్టీ దేనని స్పష్టం చేశారు. మళ్లీ అధికారంలోకి వచ్చేదిబీఆర్ఎస్ పార్టీయేనని, మన ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేసే వెంకట్రామి రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ వంద రోజుల పాలనలో అన్ని వర్గాలను మోసం చేసింది. ఏ ముఖం పెట్టుకుని ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలు ఓట్లు అడుగుతారు. కాంగ్రెస్ అభయహస్తం అక్కరకురాని హస్తం లాగా తయారయ్యింది. 2004 నుంచి 2019 వరకు మెదక్ గడ్డపై గులాబీ జెండా ఎగురుతూనే ఉంది. ఈసారి కూడా మెదక్ గడ్డపై బీఆర్ఎస్ జెండా ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఇటీవల తుక్కుగూడ సభలో కేసీఆర్‌పై రేవంత్ విరుచుకుపడ్డారు. కేసీఆర్ కాలు విరిగిందని, అధికారం పోయిందని, కూతురు జైలుకెళ్లిందని ఇన్నాళ్లూ సంయమనం పాటించామని.. సైలెంట్‌గా ఉన్నామని ఏదిపడితే అది మాట్లాడితే చూస్తూ ఊరుకోబోమని ముఖ్యమంత్రి, టీపీసీసీ అధ్యక్షుడు ఎనుముల రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. తాను జానారెడ్డి టైపు కాదని.. తప్పుడు మాటలు మాట్లాడితే అంగీ, లాగు ఊడదీసి చర్లపల్లి జైల్లో చిప్పకూడు తినిపిస్తానని హెచ్చరించారు. గతంలోనే తాను చెప్పినట్టు కేసీఆర్, కూతురు, అల్లుడు, కుటుంబం ఉండేట్టు అందులో డబుల్ బెడ్రూం కట్టిస్తానని వ్యాఖ్యానించారు. "ఇన్నాళ్లూ కుక్కలు మొరిగినయ్. ఇప్పుడో నక్క వచ్చింది. మొన్న సూర్యాపేటకు, నిన్న కరీంనగర్‌కు వెళ్లింది. కేసీఆర్ తననేం పీకుతారని అడుగుతున్నారు. వెంట్రుక కూడా పీకలేరని అంటున్నారు. అది మాజీ ముఖ్యమంత్రి మాట్లాడే భాషేనా? పదేళ్లుగా రాష్ట్రాన్ని పీడించి, దోచుకున్న దొంగలు వాళ్లు. " అని విరుచుకుపడ్డారు. ఈ వ్యాఖ్యలకు హరీష్ రావు కౌంటర్ ఇచ్చారు.

# పోలాలల్లోకి దూసుకెళ్లిన కారు..
## నవవధువు, వరుడికి గాయాలు

**ఇబ్రహీంపట్నం** ఎన్ టి ఆర్ జిల్లా తుమ్మల పాలెం జాతీయ రహదారి లో రోడ్డు ప్రమాదం జరిగింది. కారు అదుపు తప్పి పొలాల్లోకి దూసుకెళ్లింది. ప్రమాదం లో కారు నుజ్జు నుజ్జు అయింది. కారు లో నవ వరుడు , వధువు ఉన్నట్లు తెలుస్తోంది. నవ దంపతుల పరిస్థితి విషమం గా ఉన్నట్లు సమాచారం. కారులో ఉన్న వారిని స్థానికులు బయటకు తీసారు.

## మాతా ఖీర్ భవాని ఆలయంలో
# హర్యాన గవర్నర్ ఉగాది పూజలు



**శ్రీనగర్** "శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది"ని పురస్కరించుకొని తేదీ 9 ఏప్రిల్, 2024 తేదీన హరియాణా గవర్నర్ శ్రీ బండారు దత్తాత్రేయ గారు శ్రీనగర్ లోని పురాతన శివాలయమైన విచార్ నాగ్ దేవాలయం మరియు మాతా ఖీర్ భవాని దేవాలయంలో తెలుగు సాంప్రదాయ దుస్తులైన పంచెకట్టు, కుర్తా ఖండువాలు ధరించి, ప్రత్యేక ప్రార్ధనలు చేసి అనంతరం (మన తెలుగు సాంప్రదాయమైన పచ్చడి లాగా) కాశ్మీరీ సాంప్రదాయంగా ఒక పళ్లెం లో బియ్యం, కలం, పెరుగు, పాలు సమర్పించి "సప్తర్షి పంచాంగం" ఆలకించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ దత్తాత్రేయ గారు మాట్లాడుతూ సూర్యుడు, చంద్రుడు, గ్రహాలు, ప్రక్రుతి మన జీవితంతో ముడిపడి ఉన్నాయని, మన ప్రాచీనమైన సంస్కృతిని కాపాడుకోవడమే మన ధర్మమని పేర్కొన్నారు. శ్రీనగర్ లోని స్థానిక కాశ్మీరీ మహిళలతో శ్రీ దత్తాత్రేయ గారు ముచ్చటించినప్పుడు శాంతి భద్రతలు వెల్లువిరుస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో పెరిగిన పర్యాటకులతో వారి జీవన పరిణామాలు మెరుగుపడుతున్నాయని వారు తెలియజేసారు. అనంతరం శ్రీ బండారు దత్తాత్రేయ గారు ప్రసిద్ధమైన "డాల్ సరస్సు"లో పడవ ప్రయాణం చేసి కాశ్మీరీ అందాలు ఆస్వాదిస్తూ సేద తీరడం జరిగింది.

# ఫోన్ టాపింగ్ కేసుపై ఈడికి ఫిర్యాదు చేసిన హైకోర్టు న్యాయవాది సురేష్

**హైదరాబాద్** హైకోర్టు న్యాయవాది సురేష్ ఫోన్ టాపింగ్ కేసు పై ఈడికి ఫిర్యాదు చేసారు. ఫోన్ టాపింగ్ కేసులోని నిందితులు వ్యాపారులను బెదిరించి కోట్ల రూపాయలు వసూలు చేశారు. ఓ పార్టీ డబ్బులు పోలీసు వాహనాలు తరలించారని నిందితులు ఒప్పుకున్నారు. ఫోన్ ట్యాపింగ్ పై ఈడీ పిఎంఎల్యే ం ఆక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేయాలని పిర్యాదు లో కోరారు. ఈ కేసులో అసలు నిందితులు ఇప్పటివరకు విచారించలేదు. ఈడీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తే ఫోన్ ట్యాపింగ్ వెనుకాల ఉన్న రాజకీయ నాయకులు బయటికి వస్తారని అయన పేర్కోన్నారు.

# పట్టాలు రిజిస్ట్రేషన్ చేయిస్తానని ఆర్కే మోసం చేశారు!

**– లోకేష్ ఎదుట యార్లగడ్డ సుబ్బారావు కాలనీ వాసుల గోడు**

**మంగళగిరి** పెన్షన్ల విషయంలో టీడీపీపై జగన్ దుష్ప్రచారాన్ని నమ్మవద్దు, రాబోయే ప్రజా ప్రభుత్వంలో వాలంటీర్ల ద్వారా పెన్షన్ తో పాటు ఇతర సంక్షేమ కార్యక్రమాలను ఇంటి వద్దే అందిస్తామని యువనేత నారా లోకేష్ చెప్పారు. చినకాకాని యార్లగడ్డ సుబ్బారావు కాలనీ వాసులతో యువనేత బుధవారం ఉదయం సమావేశమయ్యారు. ప్రభుత్వ చేతగానితనం వల్లే ఈనెలలో సకాలంలో పెన్షన్ అందక 32మంది చనిపోయారు. మా ప్రభుత్వం వచ్చాక పెన్షన్ ను 4వేల రూపాయలకు పెంచడంతోపాటు వాలంటీర్ల ద్వారా ఇతర సంక్షేమ పథకాలను అమలుచేస్తామని చెప్పారు.

ఈ సందర్భంగా కాలనీ వాసులు సమస్యలను చెబుతూ... మా ప్రాంతంలో 400కుటుంబాలు ఉన్నాయి, గత ఎన్నికల సమయంలో ఇళ్లపట్టాలు రిజిస్ట్రేషన్ చేయించి ఇస్తానని చెప్పిన ఆర్కే అయిదేళ్లుగా కన్పించకుండా పోయారు. మా ప్రాంతంలో అంగన్ వాడీ భవనం, వాటర్ ట్యాంక్ నిర్మించాలి. స్కూలు, వీధిదీపాలు ఏర్పాటుచేయాలి. 1999లో చంద్రబాబు హయాంలో ఇచ్చిన ఇళ్లపట్టాలు రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వాలి, స్మశాన వాటిక ఏర్పాటుచేయాలి. యువతకు ఉద్యోగాలు కల్పించాలన్నారు. యువనేత లోకేష్ మాట్లాడుతూ... ఎమ్మెల్యే ఆర్కేకు పనిచేసే మనసులేదు. ఆయన అద్భుతమైన నటుడు. మేం అధికారంలోకి వచ్చిన వెంటనే కాలనీవాసులు కోరిన విధంగా ఇళ్లపట్టాలు రిజిస్ట్రేషన్ చేయించి ఇస్తామని లోకేష్ హామీ ఇస్తారు. కాలనీవాసులు నా దృష్టికి తెచ్చిన సమస్యలన్నింటిటీ పరిష్కరిస్తాం. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణంతో పాటు, ప్రతి ఇంటికి కుళాయి ద్వారా తాగునీటిని అందిస్తామని హామీ ఇచ్చారు.

# ఓటింగ్ పెంచేందుకు ప్రయత్నాలు

**విజయవాడ :** మరో వారం రోజుల్లో దేశ వ్యాప్తంగా ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచడానికి, ఓటింగ్ పై అవగాహనా పెంచడానికి ఏపీ ఎన్నికల కమిషన్ ప్రయత్నం చేస్తోంది. పెట్రోలు బంకుల ద్వారా ఓటు హక్కుపై ప్రజల్లో అవగాహన కల్పించాలని ఏపీ ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా చమురు పరిశ్రమల ప్రతినిధులను కోరారు. ఏపీ సచివాలయంలోని తమ ఛాంబరులో బుధవారం ఉదయం హెపిసిఎల్, ఐఓసిఎల్, బిపిసిఎల్ చమురు పరిశ్రమల ప్రతినిధులతో సమావేశమై.. ఓటర్ల అవగాహనా కార్యక్రమాల నిర్వహణపై చర్చించారు. రెగ్యూలర్ గా పెట్రోల్ బంకులకు వెళ్లే వాహనదారులు అక్కడ ఉన్న హోర్డింగ్స్ చూసి ఎన్నికల తేదీలపై అవగాహన వచ్చి, ఓటింగ్ లో పాల్గొంటారని ఈసీ భావిస్తోంది. చమురు సంస్థల ద్వారా ఓటింగ్ పై అవగాహనాఅనంతరం ఏపీ సీఈవో ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ.. క్రమబద్ధమైన ఓటర్ల విద్య మరియు ఎన్నికల భాగస్వామ్యం కార్యక్రమం అమలు చేస్తామన్నారు. ఇందులో భాగంగా చమురు పరిశ్రమల ద్వారా ఓటర్ల అవగాహనా కార్యక్రమాలను నిర్వహించాలని భారత ఎన్నికల సంఘం ఆదేశించినట్లు తెలిపారు. పోస్టల్ శాఖ ద్వారా ఓటర్ల అవగాహనా కార్యక్రమాలను ఇదివరకే చేపట్టామని తెలిపారు. ఇదే తరహాలో ఏపీ వ్యాప్తంగా ఉన్న అన్ని పెట్రోల్ బంకుల ద్వారా ఓటర్ల అవగాహనా ప్రచారాన్ని నిర్వహించాలని చమురు పరిశ్రమల ప్రతినిధులను కోరారు. ఈసీఐ లోగోతో ఎన్నికల తేదీ, ఓటు హక్కు విలువను తెలిజేసే నినాదాలతో రూపొందించిన హోర్డింగుల డిజైన్లను వారికి అందజేస్తామని ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. ప్రత్యేకంగా రూపొందించిన హోర్డింగ్‌లను ఏపీ వ్యాప్తంగా అన్ని పెట్రోల్ బంకుల వద్ద ఏర్పాటు చేసి తద్వారా ఓటర్ల అవగాహనా ప్రచారాన్ని నిర్వహించాలని సూచించారు. చమురు కంపెనీల ప్రతినిధులు సీఈవో ముఖేష్ కుమార్ మీనా ప్రతిపాదనలకు సానుకూలంగా స్పందించారు. ఇందుకు సంబంధించి తక్షణమే తగిన చర్యలు తీసుకుంటామని ఆ ప్రతినిధులు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో అదనపు సీఈవో ఎమ్.ఎన్. హరెంధిర ప్రసాద్, డిప్యూటీ సీఈవో ఎస్.మల్లిబాబు, చమురు పరిశ్రమల రాష్ట్ర స్థాయి సమన్వయకర్త – డిప్యూటీ జనరల్ మేనేజర్ జె.సంజయ్ కుమార్, హెపిసిఎల్ ఛీఫ్ రీజనల్ మేనేజర్ ఆదిత్య ఆనంద్, ఐఓసిఎల్ ప్రతినిధి, బిపిసిఎల్ టెరిటరీ మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

# వంద శాతం ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకునేలా చైతన్య కార్యక్రమాలు

**– జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్**

**– ఓటింగ్ శాతం పెరిగేలా ప్రత్యేక దృష్టి**

**– స్వీప్ కార్యక్రమాల విస్తృత నిర్వహణకు కార్యాచరణ**

**హైదరాబాద్** జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలలో పోలింగ్ శాతం పెంచడం పై ప్రత్యేక దృష్టి సారించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ పేర్కొన్నారు.వందశాతం ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకునేలా చైతన్య కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. బుధవారం బుద్ధ భవన్ లోని సమావేశ మందిరంలో ఏ.ఆర్.ఓ లు, ఎన్నికలు విభాగం అధికారులు, స్వీప్ నోడల్ అధికారుల తో ఓటింగ్ శాతం పెరుగుదల, స్వీప్ కార్యక్రమాల కార్యాచరణ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రోనాల్డ్ రోస్ మాట్లాడుతూ..ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో . 50 శాతం కన్నా తక్కువ పోలింగ్ జరిగిన పోలింగ్ బూత్ ల పై ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులకు సూచించారు. రానున్న 25 రోజుల పాటు స్వీప్ కార్యక్రమాలు విస్తృతం చేయాలని, అందుకు అవసరమైన యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని, రోజువారీ గా వివిధ వర్గాల ప్రజలతో పలు రకాల కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు.బి.ఎల్.ఓ లు, బిఎల్ఓ సూపర్వైజర్లు, సెక్టోరల్ అధికారులు ఇంటింటికి తిరిగి, ప్రతి ఓటరును ఓటు వేసేలా చైతన్య పరచాలన్నారు. అందుకు అవసరమైన మైక్రో ప్లానింగ్ చేయాలని సూచించారు. మే,13న పోలింగ్ ప్రక్రియలో పాల్గొని ఓటు వేసేలా చైతన్యం చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్ హెచ్ జి ల సహకారం తో ఇంటింటికి తిరిగి ఓటర్ కార్డు చూసి, ఓటు ఎక్కడ ఉంది, ఓటరు జాబితాలో పేరు ఉన్నది లేనిది చెక్ చేయాలన్నారు.పూర్తి స్థాయిలో ఏ ఆర్ ఓ లు పర్యవేక్షించాలని సూచించారు.అన్ని కమర్షియల్ షాపింగ్ కాంప్లెక్స్ లు, షాపింగ్ మాల్స్, టూరిజం ప్లేసెస్, రిలీజియన్ ప్లేసెస్, బస్సు షెల్టర్లలో, ప్రధాన కూడళ్లలో, ఎగ్జిబిషన్ ఉన్న అన్ని స్థలాల్లో, అన్ని మార్కెట్ యార్డులలో, పబ్లిక్ పార్క్ లు, బస్ స్టాండ్ లలో, రెస్టారెంట్ లలో ఓటరు జాబితాలో పేరు చెక్ చేసుకోవాలని, పోలింగ్ తేదీ మే,13 న ఓటు వేయాలని వాల్ పోస్టర్లు, బ్యానర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. కళాశాలలలో మీ ఓటు ఉందా ఓటరు జాబితాలో చెక్ చేసుకోవాలన్న పోస్టర్లను డిస్ప్లే చేయాలని, స్వచ్ఛ ఆటో లకు, ట్రాఫిక్ సిగ్నల్స్, ట్రాఫిక్ అంబరిల్లా లో మే, 13న పోలింగ్ లో పాల్గొని ఓటు వేయాలని ఆడియో రికార్డింగ్ చేసి అనౌన్స్ చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. విద్యార్థులకు ఓటు ప్రాధాన్యత, ఓటు హక్కు వినియోగించుకోవడంపై వివిధ పోటీలు, మహిళలకు రంగోలి పోటీలు నిర్వహించాలని సూచించారు. ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకునేలా రేడియో జాకీస్, ఫోన్ రింగ్ టోన్, సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేయాలన్నారు. రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్, ఎన్జీవోస్ తో సమావేశాలు నిర్వహించాలని సూచించారు.ఓటరు సమాచార స్లిప్పులను ఓటర్లకు తప్పనిసరిగా అందించి ,ఓటు వేసేలా అవగాహన కల్పించాలన్నారు. అన్ని రకాల చర్యలతో ఓటర్లను చైతన్యపరిచి ఓటింగ్ శాతం పెంచే దిశగా సమిష్టిగా కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో హైదరా బాద్ కలెక్టర్, రిటర్నింగ్ అధికారి అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్, సికింద్రాబాద్ ఆర్వో హేమంత్ కేశవ్ పాటిల్, ఎన్నికల అదనపు కమిషనర్ అలివేలు మంగతాయారు, అడిషనల్ కమిషనర్ చంద్రకాంత్ రెడ్డి, జోనల్ కమిషనర్ హేమంత్ బోర్కడే, స్వీప్ నోడల్ అధికారి అరుణ కుమారి, సికింద్రాబాద్ అసెంబ్లీ కంటోన్మెంట్ ఏ.ఈ.ఆర్ వో ఆకాష్, ఏఆర్వోలులు పాల్గొన్నారు.

## శునక జాతులపై నిషేధం ఉత్తర్వులను
# కొట్టేసిన కర్ణాటక హైకోర్టు

**బెంగళూరు, ఏప్రిల్ 10 :** కొన్ని శునక జాతులపై నిషేధం విధిస్తూ కేంద్రం ఇచ్చిన ఉత్తర్వులను కర్ణాటక హైకోర్టు బుధవారం కొట్టేసింది. శునక జాతులపై నిషేధం విధించే ముందు సదరు శునకాల ఓనర్లతోపాటు అందుకు సంబంధించిన సంస్థల నిర్వాహకులను సంప్రదించి.. ఆ తర్వాత ఈ నిషేధం విధించారా? అని హైకోర్టు ప్రశ్నించింది. పెంపుడు జంతువులు ఎవరినైనా గాయపరిచినా.. అందుకు బాధ్యత వహించాల్సింది వాటి యజమానులేనని.. వారికి నగదు చెల్లించాల్సి ఉందని ఈ సందర్భంగా హైకోర్టు స్పష్టం చేసింది.అయితే దేశవ్యాప్తంగా ఇటీవల శునకాల దాడుల చోటు చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో పశు సంవర్ధక మంత్రిత్వ శాఖ నిపుణుల కమిటీ ఏర్పాటు చేసింది. ఈ తరహా శునకాలను పెంచడం కానీ. విక్రయించడం కానీ చేయరాదని సదరు నిపుణుల కమిటీ అభిప్రాయ పడుతూ.. ఆ మంత్రిత్వ శాఖకు నివేదిక అందజేసింది. దీంతో 23 శునక జాతులపై కేంద్రం నిషేధం విధించింది. అందుకు మార్చి 13వ తేదీన రాష్ట్రాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు కేంద్రం సర్క్యూలర్ జారీ చేసింది. ఆ సర్క్యూలర్‌లో నిషేధం విధించిన పలు శునకాల జాతుల పేర్లను పొందు పరిచింది.

# యాపిల్ పరికరాల ఉత్పత్తి కేంద్రంగా భారత్..

**– రూ.14 బిలయన్ డాలర్ల మార్కెట్‌కు చేరువ**



**న్యూ ఢిల్లీ :** భారత్‌లో యాపిల్ ఐఫోన్ల ఉత్పత్తి సామర్థ్యం గణనీయంగా పెరిగినట్లు బ్లూమ్ బర్గ్ నివేదిక వెల్లడించింది. బుధవారం వెలువడిన ఈ నివేదికలోని వివరాల ప్రకారం.. 2023లో భారత్‌లో యాపిల్ సంస్థకు చెందిన ఐఫోన్ల ఉత్పత్తి విపరీతంగా పెరిగింది. ఆ ఏడాది సుమారు 14 బిలియన్ల డాలర్ల ఖరీదైన ఐఫోన్లను భారత్‌లో తయారు చేశారు. ఇది గతంతో పోల్చితే రెండింతలని అధికారులు చెబుతున్నారు.అయితే చైనాపై యాపిల్ కంపెనీ దృష్టి సారించకపోవడం వల్ల భారత్ లో యాపిల్ ఉత్పత్తి జోరు పెరిగినట్లు తెలుస్తోంది. మన దేశంలో సుమారు 14 శాతం యాపిల్ ఉత్పత్తులు జరుగుతున్నట్లు బ్లూమ్ బర్గ్ వెల్లడించింది. అంటే ప్రపంచవ్యాప్తంగా 7 యాపిల్ పరికరాలు ఉత్పత్తి అయితే అందులో ఒకటి భారత్‌లోనే తయారవుతుందన్నమాట. భారత్‌లో ఉత్పత్తి పెంచడం వల్ల ఇన్నాళ్లూ చైనాపై ఆధారపడ్డ యాపిల్ సంస్థ ఇప్పుడు ఆ దేశంపై తన అవసరాన్ని తగ్గించుకుంటోంది.

# నీళ్లు అడిగాడని కేసు నమోదు

**రంగారెడ్డి** నల్లనీళ్ళు రావడంలేదని అడిగిన పాపానికి మిషన్ భగీరథ అధికారులు ఓ వ్యక్తిపై కేసు నమోదు చేయించిన ఘటన రంగారెడ్డి జిల్లా మంచాల మండలం పటేల్ చెర్వు తండాలో చోటు చేసుకుంది.గత కొంత కాలంగా గ్రామస్థులు నీరు అందక ఇబ్బందులు పడుతున్నారు కాగ గ్రామంలో గత నాలుగు నెలలుగా నీటి కోరత ఎక్కువైంది. దీంతో కలెక్టరు కార్యాలయంలోని సంబంధిత అధికారులకు పిర్యాదు చేశాడు

గ్రామస్థుడు రవి .మరుసటి రోజు ఎంక్వయిరీ కోసం మిషన్ భగీరథ ఏఈ ,గ్రామపంచాయితీ కార్యదర్శి వచ్చి విచారించగా గ్రామస్థులు కొంత మంది నీళ్ళు రావడం లేదని చెప్పారు.అవసరాలకోసం పక్క గ్రామం నుండి డబ్బులు పెట్టి వాటర్ ట్యాంకర్లను తెచ్చుకుంటున్నామని చెప్పడంతో అధికారులతో వచ్చిన వాటర్మెన్ కావాలని గొడవపడి నీళ్ళు అడిగిన పాపానికి రాజు అనే వ్యక్తిపై మంచాల పోలీసు స్టేషన్ లో కేసు పెట్టినట్లు భాధితులు తెలిపారు.

# మోడీపై ట్రాన్స్ జండర్ మండలేశ్వర్ పోటీ

**లక్నో :** లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ వచ్చేసింది. తొలి విడత ఎన్నికలు మరో వారం రోజుల్లో జరుగబోతున్నాయి. ఈ ఎన్నికల్లో అందరి దృష్టి ప్రధాని మోదీ పోటీ చేస్తున్న వారణాసి, రాహుల్‌గాంధీ పోటీ చేస్తున్న వాయినాడ్‌పై ఉంది. మోదీ పోటీ చేస్తున్న వారణాని నుంచే ఓ ట్రాన్స్ జెండర్ బరిలో దిగారు. దీంతో ఈ నియోజకవర్గానికి ప్రాధాన్యం ఏర్పడింది. ఆల్ ఇండియా భారత హిందూ మహాసభ అభ్యర్థిగా కిన్నార్ మహా మండలేశ్వర్ హిమంగి సఖీ బరిలో ఉన్నారు. ఈ విషయాన్ని ఆ పార్టీ అధ్యక్షుడు స్వామి చక్రపాణి వెల్లడించారు.మండలేశ్వర్ హేమంగి సఖీ సొంత రాష్ట్రం కూడా గుజరాతే. బరోడాలో జన్మించిన మహా మండలేశ్వర్ హిమంగి గురించి ఆసక్తికర విషయాలు బయటకు వస్తున్నాయి. హిమంగీ తండ్రి డిస్ట్రిబ్యూటర్ కావడంతో బరోడా నుంచి ముంబైకి మకాం మార్చారు. హిమంగీ పలు టీవీషోలలో చేశారు. ప్రపంచంలో భగవద్గీతను బోధిస్తోన్న తొలి ట్రాన్స్ జెండర్ హింగీ సఖీ కావడం విశేషం. ఇక 2019 ఫిబ్రవరిలో ఆచార్య మహా మండలేశ్వర్‌గా పట్టాభిషేకం జరిగింది. అఖిల భారతీయ సాధు సమాజ్ భాగవత భూషణ్ మహా మండలేశ్వర్ బిరుదుతో సత్కరించింది.ఇక హేమంగి సఖీ శ్రీకృష్ణుని భక్తురాలు. భగవత్ కథలు, దేవి భగవత్ కథలు కూడా రాశారు. లోక్‌సభ ఎన్నికల్లో మోదీకి హేమంగి సఖీ నుంచి గట్టి పోటీ ఉంటుందన్న చర్చ జరుగుతోంది. అఖిల భారతీయ హిందూ మహాసభ మద్దతుతో మోదీకి గట్టి పోటీ ఇవ్వడం ఖాయమని విశ్లేషకులు కూడా భావిస్తున్నారు. ఇక వారణాసి నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా అజయ్‌రాయ్ పోటీ చేస్తున్నారు. మోదీని ఎదుర్కొనేందుకు ఆయన బలం సరిపోదని పేర్కొంటున్నారు.

# సామాజిక సేవ అభినందనీయం

**– అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్**



**పెద్దపల్లి :** సామాజిక సేవలో పాలుపంచుకోవడం అభినందనీయమని అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ అన్నారు. పెద్దపల్లి రెసిడెంట్స్ టీచర్స్ ఆధ్వర్యంలో పెద్దపల్లి అయ్యప్ప టెంపుల్ వద్ద మానస గంగోత్రి వాటర్ ప్లాంట్ సహకారంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మంగళవారం అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ ప్రారంభించారు. అలాగే ఉగాది పర్వదినం సందర్భంగా ఉగాది పచ్చడి, భక్ష్యాలు అదనపు కలెక్టర్ చేతుల మీదుగా పంపిణి చేశారు. ఈ సందర్బంగా అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ పెద్దపల్లిలో నివాసం ఉంటున్న ఉపాధ్యాయులందరూ వారి వారి సంఘాలకు అతీతంగా ఐక్యంగా పెద్దపల్లి రెసిడెంట్ టీచర్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసుకొని ఉపాధ్యాయుల సంక్షేమంతో పాటు సామజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందించదగ్గ విషయమన్నారు. వేసవి కాలంలో ప్రజల దాహర్తిని తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేయడం శుభ పరిణామమన్నారు. పెద్దపల్లి రెసిడెంట్ టీచర్స్ అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గాన్ని, అసోసియేషన్ సభ్యులను అదనపు కలెక్టర్ అభినందించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు సాదుల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి వేగోళం సత్యనారాయణ, గౌరవ అధ్యక్షులు వి. హనుమంతు, పెద్దపల్లి మండల విద్యాధికారి సురేందర్ కుమార్, కార్యవర్గ సభ్యులు మహేందర్ రెడ్డి, కర్రే ప్రవీణ్, కనకయ్య, కిషన్ రెడ్డి, సంపత్ రెడ్డి, మెతుకు తిరుపతి, కర్నె రాజు, ఫణిందర్, సలహాదారులు చాట్ల ఆగయ్య, సీనియర్ సభ్యులు రాంరెడ్డి, జీవన్ రాజు, అల్లేంకి సత్యనారాయణ, జితేందర్ రెడ్డి, తాళ్ల నరేందర్, ఆరెపల్లి కుమారస్వామి, సభ్యులు పాల్గొన్నారు.

# కలిసిపోయిన కాంగ్రెస్, ఎంఐఎం

సై అన్నాడు.

### పోటీకి కాంగ్రెస్ వెనుకడుగు..

అసద్ విన్నపం మేరకు హైదరాబాద్‌లో కాంగ్రెస్ పోటీ చేయకూడదని నిర్ణయించినట్లు తెలుస్తుంది. మొదట ఇక్కడి నుంచి కాంగ్రెస్ పార్టీ ఫిరోజ్‌ఖాన్‌ను బరిలో దించాలని భావించింది. అసెంబ్లీ ఎన్నికల్లో నాంపల్లి నుంచి పోటీ చేసిన ఫిరోజ్‌ఖాన్ ఓడిపోయారు. దీంతో హైదరాబాద్ లోక్‌సభ ఎన్నికల్లో అసదుద్దీన్‌పై పోటీకి సిద్ధమయ్యారు. అయితే అనూహ్యంగా కాంగ్రెస్, ఎంఐఎం మధ్య డీల్ కుదరడంతో ఫిరోజ్‌ఖాన్ ఇక పోటీ చేసే అవకాశం లేనట్లే అని తెలుస్తోంది.

### గత ఎన్నిల్లో ఇలా..

2019 లోక్‌సభ ఎన్నికల్లో అసద్ కి 5,17, 471 ఓట్లు వచ్చాయి. బీజేపీ అభ్యర్థి భగవంతురావుకి 2,35,285 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఫిరోజ్ ఖాన్‌కు 49,944 ఓట్లు పోలయ్యాయి. బీఆర్ఎస్ అభ్యర్థి పుస్తె శ్రీకాంత్‌కు 63,239 ఓట్లు వచ్చాయి. స్వతంత్ర అభ్యర్థులు, నోటాకు కలిపి 15 వేల ఓట్లు పడ్డాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ఈసారి ఫిరోజ్‌ఖాన్‌ను బరిలో దింపితే తనకు గడ్డు పరిస్థితి తప్పదని అసద్ ఊహించారు. ఎంపీగా తన గెలుపు ఓటములు కాంగ్రెస్ చేతిలో ఉన్నట్లు గుర్తించారు. ఇంకేముంది వెంటనే కాంగ్రెస్ శరణు కోరారని చర్చ జరుగుతోంది. శరణు కోరిన వాడిని చంపొద్దని సూత్రం మేరకు హైదరాబాద్‌లో అభ్యర్థిని పోటీకి పెట్టకూడదని సీఎం రేవంత్ నిర్ణయించారని తెలిసింది.

### బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థులు వీరే..

ఇక లోక్‌సభ ఎన్నికల్లో హైదరాబాద్ నుంచి పోటీ చేసే బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థులను ఆ పార్టీలు ఇప్పటికే ప్రకటించాయి. బీజేపీ విరించి హాస్పిటల్ అధినేత్రి మాధవీలత బరిలోకి దించింది. బీఆర్ఎస్ పార్టీ యాదవ సామాజిక వర్గానికి చెందిన గడ్డం శ్రీనివాస్ యాదవ్‌ను తమ అభ్యర్థిగా ప్రకటించింది. అధికార కాంగ్రెస్ క్యాండిడేట్ ఎంపిక కోసం మల్లగుల్లాలు పడింది. కాంగ్రెస్ జాప్యం వెనుక అసదుద్దీన్ ఉన్నారని జరిగిన ప్రచారం నిజమైంది. హైదరాబాద్‌లో అసద్‌కు మద్దతు ఇవ్వాలని నిర్ణయించినట్లు ఫిరోజ్‌కాన్ ప్రకటించారు. నాలుగు పార్టీలు పోటీలో ఉంటే తన గెలుపు కష్టమని అసద్ కాంగ్రెస్‌తో దోస్తీ కట్టినట్లు ప్రచారం జరుగుతోంది.

### బీజేపీకి చెక్ పెట్టాలని..

లోక్‌సభ ఎన్నికల్లో ఈసారి హైదరాబాద్‌లో బాగా పుంజుకుంది. దీంతో వచ్చే ఎన్నికల్లో ఎంఐఎం ఓట్లకు గండి పడడం ఖాయంగా కనిపిస్తోంది. అందుకే అసద్ పాత బస్తీలో కాషాయ జెండా ఎగరకుండా కాంగ్రెస్, ఎంఐఎం కలిసి పోటీ చేయాలన్న ప్రతిపాదనను రేవంత్‌రెడ్డి ముందు ఉంచారు. శత్రువుకు శత్రువు మిత్రుడు అన్నట్లు బీజేపీని ఓడించేందుకు అసద్ ప్రతిపాదనకు రేవంత్ ఓకే చెప్పారని సమాచారం.

# కేజ్రీవాల్‌కు సుప్రీంలో ఎదురుదెబ్బ

చేయటాన్ని సవాల్ చేస్తూ అత్యవసరంగా తన పిటిషన్ ను విచారించాలని కోరిన అరవింద్ కేజ్రివాల్ పిటిషన్ సుప్రీంకోర్టు విచారణకు తీసుకోలేదు. మంగళవారం ఢిల్లీ హైకోర్టు తీర్పుపై తాను వేసిన సవాల్‌పై సుప్రీంకోర్టు విచారణ చేపట్టక పోవడంతో అరవింద్ కేజ్రీవాల్ కు సుప్రీంకోర్టులో చేదు అనుభవం ఎదురైంది. ఇక నేటి నుంచి సుప్రీంకోర్టుకు సెలవులు ఉండడంతో, వచ్చే సోమవారం వరకు ఆయన పిటిషన్ విచారణకు వచ్చే అవకాశం లేదు. దేశ అత్యున్నత న్యాయస్థానం వచ్చే సోమవారం సెలవుల అనంతరం తెరవబడుతుంది. వచ్చే సోమవారం ఆయన పిటిషన్ సుప్రీం ధర్మాసనం ముందుకు వస్తుందని భావిస్తున్నారు. అరవింద్ కేజ్రివాల్ తన అప్పీల్ పై అత్యవసర విచారణ కోసం సుప్రీంకోర్టు ఎటువంటి ప్రత్యేక బెంచ్ ను ఏర్పాటు చేయలేదని తాజా పరిణామాలతో తెలుస్తుంది. ఆయన అత్యవసర అప్పీల్ కు సుప్రీం ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వలేదు. సుప్రీంకోర్టు క్యాలెండర్ ప్రకారం ఈద్ ఉల్ ఫితర్, రంజాన్ పండుగ కోసం గురువారం కోర్టుకు సెలవు ప్రకటించబడింది. ఆ పై శుక్రవారం స్థానిక సెలవు దినం కాగా, శని, ఆదివారాలు వారాంతపు సెలవు దినాలు. దీంతో సోమవారం తిరిగి కోర్టు తెరవబడుతుంది. అప్పుడే అరవింద్ కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్ పై సుప్రీం ధర్మాసనం నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఇప్పటివరకు అరవింద్ కేజ్రీవాల్ తీహార్ జైల్లో నిరీక్షించవలసిందే.

# కంటోన్మెంట్ అభ్యర్థిగా నివేదిత ఖరారు

బీఆర్ఎస్ పార్టీ అధికారిక ప్రకటన చేసింది. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన కంటోన్మెంట్ నియోజకవర్గ ఎమ్మెల్యే లాస్య నందిత మరణంతో ఆ స్థానంలో ఉప ఎన్నిక వచ్చిన సంగతి తెలిసిందే. కంటోన్మెంట్ దివంగత ఎమ్మెల్యే జి.సాయన్న కుమార్తె నివేదిత. 2023 ఫిబ్రవరిలో సాయన్న కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ సికింద్రాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. 2023 నవంబరులో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో సాయన్న కుమార్తె లాస్య నందితకు కేసీఆర్ టికెట్ ఇచ్చారు. ఆ ఎన్నికల్లో లాస్య నందిత విజయం సాధించారు. కానీ, ఎన్నికల ఫలితాలు విడుదలైన మూడు నెలల వ్యవధిలోనే లాస్య నందిత ఓఆర్ఆర్ పై జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు.

# వెంటాడుతాం వేటాడుతాం

కొన్ని సార్లు గెలుస్తాం కొన్నిసార్లు ఓడిపోతాం. గెలిచినంత మాత్రానా పొంగిపోవద్దు ఓడినంత మాత్రానా కుంగిపోయేది లేదన్నారు. ప్రధాన ప్రతిపక్షంగా పని చేయాలని ప్రజలు తీర్పు ఇచ్చారని,. ఆ బాధ్యత నిర్వర్తిస్తూ ఎన్నో అంశాలపై పోరాటం చేస్తున్నాం అని కేటీఆర్ తెలిపారు. రేవంత్ అధికారంలోకి రావడానికి అరచేతిలో వైకుంఠం చూపెట్టి 420 హామీలు ఇచ్చి గద్దెనెక్కారు విమర్శలు గుప్పించారు.

### రుణమాఫీ ఏమైంది

డిసెంబర్ 9న సీఎం కాగానే 2 లక్షల రుణమాఫీపై సంతకం పెడుతానని రేవంత్ చెప్పారని గుర్తు చేసారు. సంవత్సరంలో 2 లక్షల ఉద్యోగాలు ఇస్తానని చెప్పారన్నారు. ఇలా 420 హామీలు అడ్డగోలుగా ఇచ్చి అధికారంలో కూర్చున్నారని మండిపడ్డారు. రైతులకు ఇచ్చిన ఒక్క హామీ కూడా అమలు కాలేదన్నారు. రుణమాఫీ గురించి ప్రస్తావన లేదు అని కేటీఆర్ గుర్తు చేశారు. తన ప్రభుత్వాన్ని పడగొట్టే కుట్ర జరుగుతుందని రేవంత్ రెడ్డి అంటున్నారని రేవంత్ ప్రభుత్వం ఐదేండ్లు ఉండాలని కోరుకుంటున్నామని చెప్పారు. నీ పక్కకే నల్లగొండ, ఖమ్మం మానవబాంబులు ఉన్నాయని వ్యాఖ్యానించారు. నీ ప్రభుత్వాన్ని పడగొట్టే ఖర్మ మాకు అవసరం లేదని ఆటోమేటిక్‌గా నువ్వు ఫెయిల్ అవుతావని కేటీఆర్ చెప్పుకొచ్చారు.

### ఆ రెండు పార్టీల పంతం

రేవంత్ కు ఇచ్చిన హామీలు నిలబెట్టుకునే తెలివి లేదన్నారు. రాష్ట్ర సంపదను పెంచే తెలివి లేదని ఫోన్ల ట్యాపింగ్స్ మీద పెట్టిన శ్రద్ధ వాటర్ ట్యాపింగ్స్ మీద పెట్టాలని సూచించారు. వాటర్ ట్యాంకర్లు తిరుగుతున్నాయని ఎద్దేవా చేసారు. కేసీఆర్ ఇంటింటికి నీళ్లు ఇచ్చిండు ఆ మాదిరిగా నువ్వు కూడా తాగునీళ్లు ఇవ్వు అని కేటీఆర్ సూచించారు. కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలంటే వారు పెట్టిన డమ్మీ అభ్యర్థిని ఓడించాలని పిలుపునిచ్చారు. డమ్మీ అభ్యర్థిని బీజేపీకి లాభం చేసేందుకు నిలబెట్టారు. సికింద్రాబాద్‌లో డమ్మీ అభ్యర్థి. కరీంనగర్‌లో ఇప్పటి వరకు అభ్యర్థిని ప్రకటించలేదు. బీజేపీ, కాంగ్రెస్ గెలవాలి. కేసీఆర్, బీఆర్ఎస్ ఉండొద్దనేది ఈ రెండు పార్టీల పంతమని కేటీఆర్ ఆరోపించారు.

# మాజీ డీసీపీ రాధాకిషన్ రావుపై మరో కేసు నమోదు

చేసి సేవలు అందించారు. ఖమ్మంలో టెలిమెడిసిన్, జాతీయ రహదారులపై ఎమర్జెన్సీ హెల్త్ సర్వీసు వాహనాలు ఏర్పాటు చేశామని ఫిర్యాదులో పేర్కొన్నారు. హెల్త్‌కేర్ సెంటర్ల ప్రాజెక్టు యూపీలో విస్తరించిన సమయంలో గోపాల్, రాజ్, నవీన్, రవిలను పార్ట్‌టైమ్ డైరెక్టర్లుగా నియమించి బాలాజీ అనే వ్యక్తిని సీఈవో పెట్టినట్లు వెల్లడించారు. ఆపై చంద్రశేఖర్ వేగే అనే వ్యక్తి తమ కంపెనీల్లో షేర్లు కొనడంతో పాటు డైరెక్టర్లతో కుమ్మక్కై రూ.100 కోట్ల తన కంపెనీని లాక్కునే ప్రయత్నం చేశారని వేణు మాధవ్ ఆరోపించారు

. బెదిరింపులకు లొంగకపోవడంతో టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్‌రావు, ఇన్‌స్పెక్టర్ గట్టు మల్లు, ఎస్సై మల్లికార్జున్‌ల సాయంతో తనను కిడ్నాప్ చేయించి డీసీపీ ఆఫీసులో హింసించారని తెలిపారు. చంద్రశేఖర్ వేగే చెప్పినట్టు చేయకపోతే చంపేస్తామని ఓ దశలో తనను బెదిరించినట్టు బాధిత వ్యాపారవేత్త వేణుమాధవ్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. మీడియాకు విషయం చెప్పకూడదని హెచ్చరించారన్నారు. ఏం చేయాలో తెలియక సీఐ గట్టు మల్లు టీమ్‌కు తాను 10 లక్షలు ఇచ్చినట్టు తెలిపారు. గతంలో జరిగిన ఘటనపై బాధితుడు ఫిర్యాదు చేయగా మాజీ డీసీపీ రాధాకిషన్ రావుతో పాటు మరో 8 మందిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# బాబు ఎన్నికల ముందు గంగ, తర్వాత చంద్రముఖి

ఓటు వేస్తే ఇప్పుడు జరుగుతున్న మంచి అంతా కొనసాగుతుందని చంద్రబాబుకు ఓటు వేస్తే ఈ మంచి, పథకాలు అన్ని ఆగిపోతాయని అన్నారు. పల్నాడు జిల్లాలోని పిడుగురాళ్ల సమీపంలో అయ్యప్ప నగర్‌లో వైఎస్ఆర్ సీపీ మేమంతా సిద్ధం పేరుతో భారీ సభ నిర్వహించారు. ఉదయం నుంచి బస్సు యాత్ర చేస్తున్న సీఎం జగన్ అయ్యప్ప నగర్‌లో నిర్వహిస్తున్న సభలో మాట్లాడారు. “చంద్రబాబు అంటేనే ఎన్నికల ముందు గంగ. అధికారం దక్కిన తర్వాత చంద్రముఖి. లకలక అంటూ పేదల రక్తాన్ని తాగే చంద్రముఖి. ఇప్పుడు మనం జాయింట్ గా ఓ ఫ్యాక్ట్ చెక్ చేద్దామా? చంద్రబాబు గురించి ఎల్లో మీడియా చేస్తున్న ప్రచారం చూద్దాం. వీరు ఎంత ప్రమాదకారి అంటే.. వీరు చంద్రబాబుతో కూడబలుక్కొని ఒక గాడిదను తీసుకొస్తారు. ఆ గాడిదను గుర్రం అంటూ పదే పదే ఊదరగొడతారు. వీరి మోసపు రాజకీయాలు గత 30 ఏళ్లుగా చేసుకుంటూ వస్తూ ఉన్నారు.“జాబు రావాలంటే బాబు రావాలని వీరు భ్రమ కల్పిస్తారు. 2014కు ముందు ఇవే చెప్పారు. చంద్రబాబు అధికారంలోకి ఇప్పటిదాకా మూడు సార్లు వచ్చారు. 14 ఏళ్లు సీఎంగా ఉన్నారు. ఇంత సుదీర్ఘ సమయంలో మీ ఇంట్లో, చుట్టుపక్కల ఎవరికైనా గవర్నమెంట్ జాబు వచ్చిందా? మీ బిడ్డ జగన్ వచ్చాక ఏకంగా మీ గ్రామాల్లోనే సచివాలయాలు నిర్మించి అందులో లక్షా 30 వేల ఉద్యోగాలు నియామకం చేశాం. వారిలో నా ఎస్సీలు, నా బీసీలు, నా మైనారిటీలు 80 శాతం మంది పని చేస్తున్నారన్నారు జగన్. మీ బిడ్డ అధికారంలోకి వచ్చాక ఒక్క వైద్య రంగంలోనే 54 వేల పోస్టులు భర్తీ చేశాడు. గతంలో ఇదే కాలంలో చంద్రబాబు కేవలం 32 వేల ఉద్యోగాలను మాత్రమే నియామకం చేశారు. మరి జాబు కావాలంటే ఫ్యాను రావాలా లేక తుప్పు పట్టిన సైకిల్ రావాలా.? అని జగన్ ప్రశ్నించారు.

# ఎదిరించే వాడు లేకపోతే బెదిరించేవాడిదే రాజ్యం

రావాలని, ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదని భావించి పొత్తు పెట్టుకున్నామని పవన్ కల్యాణ్ వెల్లడించారు. ప్రజాసమస్యలపై ప్రశ్నిస్తే సమాధానం చెప్పే ధైర్యం ఈ ప్రభుత్వానికి లేదని పవన్ కల్యాణ్ ధ్వజమెత్తారు. ఏదైనా నిలదీస్తే నాపై, చంద్రబాబుపై, పురందేశ్వరిపై బూతులు తిడతారు అని మండిపడ్డారు. ఏ ఒక్కరినీ వదిలేది లేదని, వచ్చేది కూటమి ప్రభుత్వమేనని హెచ్చరించారు. ఢిల్లీలో మోదీ నాయకత్వం, ఏపీలో చంద్రబాబు అనుభవం, ఐదేళ్లుగా వైసీపీ దాడులను తట్టుకుని నిలబడిన జనసైనికులు, వీరమహిళలను కలుపుకుని వైసీపీ విముక్త ఆంధ్రప్రదేశ్ కోసం వచ్చామని వివరించారు. రౌడీ రాజ్యం పోవాలి, రామరాజ్యం రావాలి, ధర్మం నిలబడాలన్నదే తమ అజెండా అని స్పష్టం చేశారు.రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు మెరుగవ్వాలి, పరిశ్రమలు ఏర్పాటై అభివృద్ధి దిశగా రాష్ట్రం పయనించాలి అని పెద్ద మనసుతో ఆలోచించి సీట్ల సర్దుబాటు విషయంలో బాగా తగ్గామని, ముఖ్యంగా, సంస్థాగతంగా బలంగా ఉన్న చంద్రబాబు కూడా టీడీపీ విషయంలో బాగా తగ్గారని పవన్ వివరించారు. నిడదవోలు నుంచి ఈసారి జనసేన పార్టీ బరిలో ఉందని, కందుల దుర్గేశ్ పోటీ చేస్తున్నారని వెల్లడించారు. కందుల దుర్గేశ్ గెలిచిన వెంటనే నిడదవోలు నియోజకవర్గ సమస్యలను త్వరగా పరిష్కరిస్తామని చెప్పారు. నిడదవోలు నియోజకవర్గ అభివృద్ధికి జనసేన వద్ద ప్రణాళికలు ఉన్నాయని అన్నారు. “వివేకా హత్య కేసు నిందితులను వెనకేసుకుని వస్తున్నాడు. సొంత చెల్లెళ్లకే గౌరవం ఇవ్వని వ్యక్తికి సగటు ఆడపిల్లలు ఓ లెక్కా? 3 వేల మంది ఆడబిడ్డలు ఆచూకీ లేకుండా పోతే, ఈ సీఎం ఇప్పటివరకు మీడియా సమావేశం ఏర్పాటు చేయలేదు. 151 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు, పార్లమెంటు ఉభయ సభల్లో 30కి పైగా సభ్యులు ఉండి కూడా రాష్ట్ర సమస్యలపై పార్లమెంటులో కానీ, అసెంబ్లీలో కానీ చర్చ జరపలేదు” అంటూ విమర్శనాస్త్రాలు సంధించారు.

# త్వరలో ట్రాఫిక్ ఫ్రీ జర్నీ

హెచ్ఎండీఏ కీలక నిర్ణయం తీసుకుంది. అవుటర్ రింగ్ రోడ్డు వరకు రద్దీ ప్రాంతాల్లో జంక్షన్ల అభివృద్ధి, ప్రణాళికాబద్ధమైన రోడ్డు నెట్‌వర్క్, పాదచారులకు కాలిబాటల నిర్మాణం, అవసరమైన చోట ఎలివేటెడ్ కారిడార్‌లు, ఫ్లైఓవర్లు తదితర మౌలిక వసతులపై దృష్టి సారించింది. యూనిఫైడ్ మెట్రోపాలిట్ ట్రాన్స్‌పోర్టు అథారిటీ (ఉమ్టా) ఇందుకు ప్రత్యేక మాస్టర్‌ప్లాన్‌ను రూపకల్పన చేస్తోంది. 2050 అవసరాలకు తగ్గట్లు నగరంలో రోడ్ల విస్తరణ, జంక్షన్ల అభివృద్ధి చేపట్టేందుకు ఉమ్టా శ్రీకారం చుట్టింది. ముఖ్యంగా కాంప్రెన్సిన్ మొబిలిటీ ప్లాన్ (సీఎంపీ)లో ప్రజారవాణాపై దృష్టి సారించారు. ఇందులో జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, హెచ్ఎంఆర్ఎల్ లను భాగస్వామ్యం చేసేందుకు రెడీ అయ్యారు.ప్రస్తుతం సికింద్రాబాద్ పారడైజ్ జంక్షన్ వద్ద రోజుకు సగటున 1,57,105 వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. ఇరుకైన రహదారి, పెద్దమొత్తంలో వాహన రాకపోకలతో వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఇక్కడి నుంచి ఓఆర్ఆర్ జంక్షన్ వరకు డబుల్ డెక్కర్ కారిడార్‌కు హెచ్ఎండీఏ శ్రీకారం చుట్టింది. ఇదే జంక్షన్ నుంచి రాజీవ్ రహదారి వరకు డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మించనున్నారు. రద్దీ ప్రాంతాల్లో కాలిబాటలు ఏర్పాటు చేయడం ఆక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకోనున్నారు. హెచ్ఎండీఏ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో రద్దీ జంక్షన్లను గుర్తించి ఎలాంటి చర్యలు తీసుకోవాలనే దానిపై ముందుగా ప్రణాళిక రూపొందించనున్నారు. దశలవారీగా రద్దీ జంక్షన్లలో ట్రాఫిక్, పాదచారులకు ఆటంకం లేకుండా రద్దీ చర్యలు చేపట్టనున్నట్లు హెచ్ఎండీఏకి చెందిన ఓ అధికారి తెలిపారు. ఈ జంక్షన్లు అందుబాటులోకి వస్తే నగరంలో ట్రాఫిక్ ఫ్రీ జర్నీ రానుంది.

# తాగునీటి సరఫరాను రోజూ పర్యవేక్షించాలి

వెల్లడించారు. వర్షాకాలం ప్రారంభమయ్యే వరకు ప్రతిరోజూ పర్యవేక్షణ ఉండాలని సూచించారు. మన ఊరు మన బడి పనులు చేపట్టేందుకు ఈసీ అనుమతి ఇచ్చింది. వడగాలుల తీవ్రతపై ప్రజలకు, సిబ్బందికి అవగాహన పెంచాలన్నారు. ప్రతి ఇంటికి సరిపడా నీటి సరఫరా ఉండేలా తొలి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. తాగునీటి పరిస్థితిని పర్యవేక్షించేందుకు నియమించిన ప్రత్యేక అధికారులు గ్రామాలను సందర్శించి నీటి సరఫరాలో జరుగుతున్న అంతరాయాల వివరాలను నేరుగా ప్రజల నుంచి అడిగి తెలుసుకోవాలన్నారు. వరి కొనుగోలు కేంద్రాలను తెలంగాణవ్యాప్తంగా ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కేంద్రాల్లో తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ధాన్యం శుభ్రపరిచే యంత్రాలు, టార్పాలిన్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పాఠశాలల్లో అత్యవసరంగా చేపట్టాల్సిన మరమ్మతులకు సంబంధించి నిధులు విడుదలయ్యాయని తెలిపారు. పనులు ప్రారంభించేందుకు ఎన్నికల సంఘం నుంచి అవసరమైన అనుమతులు రావడంతో పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. తెలంగాణలో నెలకొన్న వేడిగాలులపై జిల్లా టాస్క్‌ఫోర్స్ కమిటీలను ఏర్పాటు చేసి కమ్యూనిటీ హెల్త్ వర్కర్లు, మెడికల్ ఆఫీసర్లు, సూపర్‌వైజరీ సిబ్బందికి అవగాహన కల్పించినట్లు చెప్పారు. ఆరోగ్య సదుపాయాలను పెంచడంతోపాటు వేడిగాలులు ఎక్కువగా ఉన్న సమయంలో చేయకూడని పనులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు.

# చిన్న హనుమాన్ జయంతికి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలి



**జగిత్యాల :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టు లో చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించే మహోత్సవలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని ఎస్పీ జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అధికారులను ఆదేశించారు. చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయానికి పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉందని, ఏలాంటి నేరాలకు తావులేకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఆలయ పరిసరాల్లో, మాలవిరమణ, క్యూలైన్లలో, వాహనాల రాకపోకలు మొదలైన ప్రదేశాల్లో ఏర్పాటు చేయవలసిన భద్రత ఏర్పాట్ల గురించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఎస్పీ వెంట డిఎస్పి రఘు చందర్, మల్యాల సి.ఐ రవి, ఎస్.ఐ రహీం ఉన్నారు

# ప్రజలు కన్నెర్ర చేస్తే జగన్ పారిపోతారు

రాష్ట్ర విభజన కష్టాలు పోగొట్టేందుకు మూడు పార్టీలు కలిశాయని తెలిపారు. మళ్లీ ఇప్పుడు జగన్ కబంధ హస్తాల నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి మళ్లీ కలిశామని స్పష్టం చేశారు. కలిసింది మామూలు వ్యక్తులు కాదు అనుభవం ఉన్న నేను, తపన ఉన్న పవన్ కల్యాణ్, దేశాన్ని నెంబర్ వన్ గా ప్రపంచపటంలో నిలపాలని కృషి చేసే నరేంద్ర మోదీ కలిశాం ఇక మాకు తిరుగుంటుందా? అని ప్రశ్నించారు.పవన్ కల్యాణ్ ఒక సినిమా హీరో మాత్రమే కాదు, కోట్ల రూపాయల ఆదాయాన్ని, సుఖవంతమైన సినీ జీవితాన్ని వదులుకుని ప్రజల కోసం నిలబడిన నిజమైన హీరో పవర్ స్టార్ పవన్ కల్యాణ్ అని చంద్రబాబు కొనియాడారు. పవన్ పై వైసీపీ నేతలు వ్యక్తిగత దాడులు చేశారు అయినా అనేక అవమానాలను, దాడులను తట్టుకుని నిలబడిన పోరాట యోధుడు పవన్ కల్యాణ్ అని వివరించారు. నేను ఇబ్బందుల్లో ఉన్నప్పుడు బేషరతుగా వచ్చి నా కోసం పనిచేసిన వ్యక్తి పవన్ కల్యాణ్ నేను గానీ, తెలుగుదేశం పార్టీ గానీ ఈ విషయాన్ని ఎప్పటికీ మర్చిపోం అని పేర్కొన్నారు. చీకటిపాలనను అంతం చేసే క్రమంలో ఓటు చీలనివ్వబోమని మొదట చెప్పిన వ్యక్తి పవన్ కల్యాణ్ అని అన్నారు. మన సంకల్పానికి కేంద్ర సహకారం అవసరం. అలాంటి సంకల్పానికి నరేంద్ర మోదీ నుంచి మద్దతు లభిస్తోంది అని చంద్రబాబు వెల్లడించారు.

### చేతిలో చిప్ప పట్టుకోవడం ఖాయం

2014లో పశ్చిమ గోదావరి జిల్లాలో 15కి 15 సీట్లలో టీడీపీని గెలిపించారు ఈసారి జనసేన, టీడీపీ, బీజేపీ కలిసి వస్తున్నాం వైసీపీకి డిపాజిట్లు వస్తాయా? ఇవాళ యువత పవర్ చూశాను. యువత గానీ కన్నెర్ర చేస్తే ఈ జగన్ లండన్ పారిపోతాడు. చేతిలో చిప్ప పట్టుకోవడం ఖాయం ఎక్కడికి వెళతాడో నేను ఇప్పుడే చెప్పను నేను, పవన్ కల్యాణ్ చేసి చూపిస్తాం. 2014-19 మధ్య ఎలాంటి పాలన జరిగిందో మీకు తెలుసు మళ్లీ అలాంటి పాలన రావాలంటే కూటమి రావాలి, జాబు రావాలంటే కూటమి రావాలి రాష్ట్ర ప్రయోజనాలే మాకు ప్రథమ ప్రాధాన్యత.

### నేను గానీ, పవన్ గానీ ఆలోచించేది దాని గురించే

2019 నుంచి ఇప్పటివరకు ఏం జరిగిందో ఓసారి గుర్తు చేసుకోండి బాదుడే బాదుడు. గత ఎన్నికల ముందు ముద్దులు పెట్టాడు, తలపై చేయి పెట్టాడు, బుగ్గలు నిమిరాడు ఇప్పుడు గుద్దుడే గుద్దులు పిడిగుద్దులు గుద్దుతున్నాడు. వైసీపీ ప్రభుత్వం చేసిన అప్పులకు రాష్ట్రం వెంటిలేటర్ పై ఉంది. కొన ఊపిరితో ఉన్న రాష్ట్రానికి ఎన్డీయే ఆక్సిజన్ అందిస్తుంది. నాకేదో ముఖ్యమంత్రి పదవి కోసమో, పవన్ కల్యాణ్ కు అధికారం కోసమో మేం ఆలోచించడంలేదు రాష్ట్ర ప్రజల బాగు కోసమే మేం ఆలోచిస్తున్నాం. విధ్వంసక పాలన కావాలా, అభివృద్ధి పాలన కావాలా సంక్షేమ పాలన కావాలా, సంక్షోభ పాలన కావాలా మీ బిడ్డలకు ఉద్యోగాలు కావాలా, లేక గంజాయి, డ్రగ్స్ కావాలా మీ ఆస్తులకు రక్షణ కావాలా, లేక భూ మాఫియా కావాలా నడుములు విరిగే దారుణమైన రోడ్లు కావాలా, భద్రతనిచ్చే రోడ్లు కావాలా రూ.10 ఇచ్చి రూ.100 దోచేసే దొంగలు కావాలా, మీ సంపద పెంచే కూటమి కావాలా సచివాలయాలు తాకట్టు పెట్టి అప్పులు తెచ్చేవాళ్లు కావాలా, సంపద సృష్టించే వాళ్లు కావాలా ధరల బాదుడు కావాలా, దోపిడీ లేని పథకాలు కావాలో అందరూ ఆలోచించుకోవాలి.

### వీళ్లు ఫేక్ ఫెలోస్, బోగస్ ఫెలోస్

ఈ రాష్ట్రంలో ఫేక్ ఫెలోస్ వచ్చారు, బోగస్ వ్యక్తులు వచ్చారు వీళ్లను నమ్మితే నష్టపోతాం. యూట్యూబ్ లో కానీ, మీ ఫోన్లలో వచ్చేవి కానీ ఎప్పటికప్పుడు చెక్ చేసుకోండి.. వాస్తవాలను తెలుసుకోండి దొంగలు పెట్టే ఫేక్ న్యూస్ నమ్మొద్దు. జగన్ ఎన్నికల ముందు ఎన్నో చెప్పాడు ఐదేళ్లుగా ముఖ్యమంత్రిగా ఉన్నాడు, మిమ్మల్ని ఎవరినైనా కలిశాడా? పరదాలు కట్టుకుని తిరిగాడు. తాడేపల్లిలో అయినా ఎవరినైనా కలిశాడా? ఇప్పుడు మళ్లీ మీ వద్దకు వస్తున్నాడు మీపై ప్రేమ కాదు, మీ ఓట్ల కోసం వస్తున్నాడు జగన్ ను నమ్మం అని గట్టిగా చెప్పాల్సిన అవసరం ఉంది.

### సూపర్-6తో మీ ముందుకు వస్తున్నాం

కూటమి తరపున నిర్దిష్టమైన అజెండాతో మీ ముందుకు వస్తున్నాం. సూపర్-6తో మీ ముందుకు వస్తున్నాం.
- మొదటి కార్యక్రమం ఆడబిడ్డ నిధి. స్త్రీలకు నెలకు రూ.1500 ఇస్తాం, ఇద్దరుంటే రూ.3000, ముగ్గురుంటే రూ.4,500, నలుగురు ఉంటే రూ.6000 ప్రతి నెలా ఒకటో తారీఖున ఆడబిడ్డల అకౌంట్లలో వేస్తాం.
- రెండోది తల్లికి వందనం. ఎంతమంది పిల్లలుంటే అంతమందికి రూ.15,000 చొప్పున ఇస్తాం. ఒక బిడ్డ ఉంటే రూ.15 వేలు, ఇద్దరుంటే రూ.30 వేలు, ముగ్గురుంటే రూ.45 వేలు, నలుగురు ఉంటే రూ.60 వేలు, ఐదుగురు ఉంటే రూ.75 వేలు ఇస్తాం.
- మూడోది ప్రతి ఇంటికి సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తాం.
- నాలుగోది మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తాం.
- ఐదు అన్నదాతలకు ఏడాదికి రూ.20 వేల సాయం అందిస్తాం.
- ఆరు యువతకు ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తాం.

జగన్ వస్తున్నాడంటే పరిశ్రమలు పారిపోతాయి మేం వస్తున్నామంటే పరిశ్రమలు అవే వస్తాయి. మన యువతకు ఇక్కడే ఉద్యోగాలు కల్పిస్తాం. ఎలాంటి ఆంక్షలు లేకుండా రూ.4 వేల పెన్షన్ అందిస్తాం. వృద్ధులకు, వితంతువులకు, పేదలకు ఇంటి వద్దనే పెన్షన్ ఇస్తాం. ఒక నెల తీసుకోకపోతే రెండో నెల ఇస్తాం రెండో నెలలో కూడా తీసుకోకపోతే మూడో నెలలో కూడా ఇచ్చే బాధ్యత మాది. వికలాంగులకు రూ.6 వేల చొప్పున పెన్షన్ ఇస్తాం.

### మళ్లీ చెబుతున్నా, వాలంటీర్ వ్యవస్థను కొనసాగిస్తాం

వాలంటీర్లకు మరోసారి చెబుతున్నా. నిన్ననే మా కూటమి తరపున ప్రకటన చేశాం. వాలంటీరు వ్యవస్థ ఉంటుంది మీరు తప్పుడు పనులు చేయొద్దు మీకిచ్చే జీతం రూ.5 వేల నుంచి రూ.10 వేలకు పెంచే బాధ్యత మాది. ఈ దెబ్బతో వైసీపీకి ఏం చేయాలో దిక్కు తెలియడంలేదు. మంత్రి ధర్మాన అంటున్నాడు రాష్ట్రంలో వాలంటీర్లే లేరట వాలంటీర్లు మొత్తం రాజీనామా చేశారట. రాజీనామా చేసిన వాలంటీర్లు రెండు శాతమే. ఈ సందర్భంగా వాలంటీర్లకు చెబుతున్నా వాళ్లు చెప్పినా మీరు రాజీనామా చేయొద్దు మీకు అండగా మేముంటాం. మీరు మంచి పనులు చేస్తే మీకు మద్దతుగా నిలుస్తాం. మీతో తప్పుడు పనులు చేయించి మీ జీవితాలు నాశనం చేయాలని దుర్మార్గుడు జగన్ ఆలోచిస్తున్నాడు వాలంటీర్లు విజ్ఞతతో ఆలోచించాలి రాష్ట్రాభివృద్ధికి దోహదపడండి అవసరమైతే రూ.10 వేలు కాదు రూ.1 లక్ష సంపాదించుకునే మార్గం చూపిస్తాను.

# ఈద్గాను పరిశీలించిన మేయర్

**హైదరాబాద్** జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ డివిజన్లోని రంజాన్ పండుగ నమాజ్ చేసుకునే విధంగా. ఎస్ పి ఆర్ హిల్స్ క్రికెట్ మైదానంలో... జిహెచ్ఎంసి. నిధులతో ఈద్గాను జిహెచ్ఎంసి అధికారులు ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా హైదరాబాద్ జిహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మి సందర్శించారు. ప్రార్థనలు చేయడానికి వస్తున్న మైనార్టీ సహోదరులకు ఎటువంటి ఇబ్బంది కలవకుండా చూసుకోవాలని అధికారులకు ఆదేశించారు ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్.. రహమత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ సి.ఎన్.రెడ్డి.. ముస్లిం పెద్దలు, స్థానిక లీడర్లు.. సమావేశంలో పాల్గొన్నారు

# చట్నీలో బల్లి..ఓయూ విద్యార్థుల మండిపాటు

**హైదరాబాద్** కొన్ని రోజులుగా విద్యార్థులకు ఉస్మానియా యూనివర్సిటీలో నాణ్యతలేని ఆహారం పెడుతూ అనారోగ్యం పాలు చేస్తున్నారంటూ విద్యార్థి సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఎడ్ కళాశాల హాస్టల్ లో ఇడ్లీ తింటుండగా చట్నీలో బల్లి రావడంతో విద్యార్థులు ఒక్కసారిగా భయభ్రాంతులకు గురయ్యారు. విద్యార్థులు దీంతో చీఫ్ వార్డెన్ కార్యాలయం ముందు విద్యార్థులు ఆందోళనకు దిగారు. హాస్టలే విద్యార్థులు తినే ఆహారంలో పురుగులు ఉంటున్నాయని చెబుతున్నా పట్టించుకోవట్లేదని విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులు మండిపడ్డారు. ఫిర్యాదు చేసినా ఫలితం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. లక్షలాది రూపాయలు వసూలు చేసిన యూనివర్సిటీ యాజమాన్యం నాణ్యమైన విద్య, భోజనం, అందించకుండా వేధిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కలుషిత భోజనంతో విద్యార్థులు అస్వస్థతకు గురైతే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. ఇప్పటికైనా తగూ చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు..

# ఉగాది పండుగ రైతన్న ఎద్దుల సంబరాలు

**కోసిగి** దుద్ది గ్రామంలో జరిగిన ఎద్దుల బండి పందెం లో మొదటి బహుమతిగా 5000 రూపాయలు కోల్మన్ పేట గ్రామానికి చెందిన రైతు ఆరవ వీరారెడ్డి మొదటి బహుమతి అందుకున్నాడు



# త్వరలోనే సలార్-2 షూటింగ్




ప్రభాస్ హీరోగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో వచ్చిన యాక్షన్ థ్రిల్లర్ 'సలార్ పార్ట్-1: సీజ్ ఫైర్' గతేడాదిలో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకొని కలెక్షన్ల వర్షం కురిపించింది. దేవాగా ప్రభాస్, వరద రాజమన్నార్‌గా పృథ్వీరాజ్ సుకుమారన్ ఆకట్టుకున్నారు. దీని రెండో భాగం ఎప్పుడొస్తుందా అని ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. తాజాగా ఈ విషయంపై నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ అప్‌డేట్ ఇచ్చారు. మరికొన్ని రోజుల్లో దీని షూటింగ్ ప్రారంభం కానుంది. ప్రశాంత్ నీల్ చాలా జాగ్రత్తగా ప్లాన్ చేస్తున్నారు. 'సలార్2' కచ్చితంగా 2025లో విడుదలవుతుంది. తేదీ మాత్రం దర్శకనిర్మాతల నిర్ణయంపై ఆధారపడి ఉంది. దీనికి సంబంధించిన కొన్ని సీక్వెన్స్‌లను పూర్తి చేయడానికి నేను 'ఎల్2: ఎంపురాన్' నుంచి కొన్ని రోజులు బ్రేక్ తీసుకోవాలి' అని చెప్పారు. ఇటీవల నటుడు బాబీసింహా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ సలార్ పార్ట్2 కథ సిద్ధంగా ఉందని.. ఏప్రిల్‌లో చిత్రీకరణను ప్రారంభించాలని భావిస్తున్నట్లు చెప్పిన విషయం తెలిసిందే. దీంతో త్వరలోనే ఈ ప్రాజెక్ట్ సెట్స్‌పైకి వెళ్తుందని అభిమానులు భావిస్తున్నారు. పార్ట్ 2ను 'శౌర్యాంగ పర్వం' పేరుతో తెరకెక్కించనున్నారు. ఎన్నో ప్రశ్నలతో మొదటి భాగాన్ని ముగించిన ప్రశాంత్ నీల్.. రెండో పార్ట్‌లో వాటికి ఎలాంటి సమాధానాలు చెప్పనున్నారు. ప్రభాస్ ప్రస్తుతం 'కల్కి 2898 ఏడీ'లో నటిస్తున్నారు. దీని చిత్రీకరణ తుది భాగానికి చేరుకుంది. భారీ అంచనాల మధ్య ఈ చిత్రం వేసవి కానుకగా మే 9న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. దీంతోపాటు మారుతి దర్శకత్వంలో 'రాజా సాబ్' లోనూ ప్రభాస్ నటిస్తున్నారు. రొమాంటిక్ హారర్ కామెడీ నేపథ్యంలో ఇది తెరకెక్కుతోంది. హను రాఘవపూడితో ఓ సినిమా లైనప్‌లో ఉంది.

# బన్సాలీ హీరామండి ట్రైలర్ విడుదల



బాలీవుడ్ దర్శకుడు సంజయ్ లీలా భన్సాలీ దర్శకత్వంలో వస్తున్న తాజా వెబ్ సిరీస్ హీరామండి: ది డైమండ్ బజార్. ఈ సిరీస్‌తోనే డిజిటల్ ప్లాట్ ఫామ్‌లోకి అడుగు పెడుతున్నారు భన్సాలీ. పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో వస్తున్న ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్స్ మనీషా కొయిరాలా, సోనాక్షి సిన్హా, అదితి రావ్ హైదరీ, రిచా చద్దా, షర్మిన్ సెగల్, సంజీదా షేక్‌లు ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ప్రముఖ ఓటీటీ ఎ÷-లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్‌లో ఈ వెబ్ సిరీస్ మే 01 నుంచి అందుబాటులోకి రానుంది. ఇక విడుదల తేదీ దగ్గరపడటంతో సిరీస్ నుంచి మేకర్స్ ట్రైలర్ విడుదల చేశారు. ట్రైలర్ గమనిస్తే.. ఇండిపెండెన్స్‌కు ముందు పాకిస్తాన్ లాహోర్‌లోని హీరామండి అనే ప్రాంతంలో వేశ్యలు ఉండగా.. ఈ ప్రాంతాన్ని మల్లికాజాన్ (మనీషా కొయిరాలా) పరిపాలిస్తుంటుంది. అయితే ఈ ప్రాంతాన్ని తమ గుప్పట్లోకి తెచ్చుకోవాలని బ్రిటీష్ వాళ్లు ప్రయత్నిస్తుంటారు. ఈ క్రమంలోనే మల్లికాజాన్ (మనీషా కొయిరాలా) ఏం చేసింది. అన్నింటిని ఎదుర్కొని హీరామండిలో చివరకు ఎవరు రాజ్యమేలుతారు? అనే స్టోరీతో ఈ వెబ్ సిరీస్ వస్తుంది. ఈ చిత్రానికి భన్సాలీతో పాటు విభు పూరి, మితాక్షర కుమార్ సంయుక్తంగా దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు గ్లింప్స్ విడుదల చేయగా. ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది.

# ఓటిటిలోకి వచ్చేస్తున్న గోపీచంద్ భీమా





టాలీవుడ్ మాచో స్టార్ గోపీచంద్ ప్రధాన పాత్రలో వచ్చిన తాజా చిత్రం 'భీమా'. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా వచ్చిన ఈ సినిమాకు కన్నడ దర్శకుడు ఏ హర్ష దర్శకత్వం వహించగా.. ప్రియా భవానీ శంకర్, మాళవిక శర్మ హీరోయిన్లుగా నటించారు. ఈ చిత్రం మహా శివరాత్రి కానుకగా మార్చి 8న ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్ వద్ద యావరేజ్‌గా నిలిచింది. అయితే ఈ సినిమా తాజాగా ఓటీటీ లాక్ చేసుకుంది. ప్రముఖ ఓటీటీ వేదిక డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో ఏప్రిల్ 25 నుంచి ఈ సినిమా తెలుగుతో పాటు తమిళం, మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో స్ట్రీమింగ్ కానున్నట్లు మేకర్స్ ప్రకటించారు. శ్రీసత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కేకే రాధామోహన్ ఈ సినిమాను నిర్మించగా.. 'సలార్' ఫేమ్ రవి బస్రూర్ సంగీతం అందించాడు. ప్రియాంక భవానీ శంకర్, మాళవిక శర్మ హీరోయిన్లుగా అలరించిన ఇందులో వెన్నెల కిషోర్, రఘుబాబు, నాజర్, నరేష్ కీలకపాత్రల్లో నటించారు.



# స్పీడ్ పెంచిన శర్వానంద్

రెండేండ్లుగా సైలెంట్ గా ఉన్న యువ హీరో శర్వానంద్ సినిమాల వేగం పెంచారు. ఏకంగా నాలుగైదుచిత్రాలు లైన్‌లో పెట్టాడు. తాజాగా అదే కోవలో మరో కొత్త చిత్రాన్నికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. చివరగా 2022లో ఒకే ఒక జీవితం సినిమాలో కనిపించిన ఆయన ఇప్పటివరకు మరే సినిమాలోనూ కనిపించలేదు. ఈ చిత్రం తర్వాత పెళ్లి చేసుకుని ఓ ఇంటివాడైన శర్వా తాజాగా తండ్రిగా ప్రమోషన్ కూడా పొందిన సంగతి తెలిసిందే. ఇప్పటికే మనమే అనే చిత్రం షూటింగ్ లో శర్వా బిజీగా ఉండగా.. ఈ చిత్రం నుంచి ఇటీవల విడుదల చేసిన పాట మంచి వ్యూస్ దక్కించుకుంది. తాజాగా తన జన్మదినం సందర్భంగా , 37 మరో రెండు చిత్రాలను ప్రకటించారు. ఇప్పుడు అదే కోవలో మరో కొత్త చిత్రాన్నికి గ్రాన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. గతంలో రానాతో ఘాజీ , వరుణ్ తేజ్‌తో అంతరిక్షం , విద్యుత్ జమ్వాల్ అనే బాలీవుడ్ చిత్రం రూపొందించిన యువ దర్శకుడు సంకల్ప్ రెడ్డి తాజాగా చాలా గ్యాప్ తర్వాత మరో సినిమా రూపొందించడానికి సిద్ధమైనట్లు తెలుస్తోంది.సంకల్ప్ చెప్పిన కథ నచ్చడంతో శర్వానంద్ ఓకే చెప్పాడని ..ఈ చిత్రం పాన్ ఇండియా రేంజ్‌లో తెరకెకక్కున్నట్లు, ఈ యేడాది చివరలో సెట్స్ పైకి రానునన్నట్లు సోషల్ మీడియాలో వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి.

# తనికెళ్ల భరణి సందేశాత్మక చిత్రం..నిర్ణయం



టాలీవుడ్ సీనియర్ నటుడు తనికెళ్ల భరణి మరో సందేశాత్మక చిత్రంతో రాబోతున్నాడు. ఆయన నటిస్తున్న తాజా చిత్రం 'నిర్ణయం'. ఈ సినిమాతో సంజయ్ కుమార్, అంజలి హీరోహీరోయిన్లుగా టాలీవుడ్‌కు పరిచయం అవుతుండగా.. జెన్నీ, పీవీ కృష్ణ ప్రసాద్ సంయుక్తంగా దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే ఈ మూవీ నుంచి ఫస్ట్ లుక్ విడుదల చేయగా ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం విడుదలకు సిద్ధంగా ఉంది. అయితే తాజాగా ఈ మూవీ ఫిల్మ్ ఛాంబర్ లోని థియేటర్ లో ప్రివ్యూ కూడా పూర్తి చేసుకుంది. ఇక ఈ ప్రివ్యూ చూసిన పలువురు సినీ ప్రముఖులు మూవీ బాగుందని చిత్రయూనిట్‌ను అభినందించారు. ఈ సందర్భంగా తనికెళ్ల భరణి మాట్లాడుతూ.. 'నిర్ణయం'తో గతంలో అక్కినేని నాగార్జున యాక్షన్ ఫిల్మ్ వచ్చింది. మళ్లీ ఇప్పుడు అదే టైటిల్ తో ఈ చిత్రం వస్తుంది. ఈ చిత్రం మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నట్లు భరణి చెప్పుకోచ్చాడు. శివరావు సత్తెనపల్లి సమర్పణలో వస్తున్న ఈ చిత్రంలో 'బాహుబలి' హరిశ్చంద్ర రాయల, రఘునాథ రెడ్డి, జనార్ధన్ రావు (జెన్నీ) కీలక పాత్రల్లో నటించారు. సుద్దాల అశోక్ తేజ, కుల శేఖర్ ఈ సినిమాకు పాటలు అందించగా.. కృష్ణ సాయి సంగీతం అందించారు. త్వరలోనే చిత్రయూనిట్ ఈ సినిమా రిలీజ్ డేట్ ను అనౌన్స్ చేయనుంది.

# పెళ్లి గురించి ప్రచారం అక్కర్లేదనుకున్నాం



నటి తాప్సీఇటీవలే వివాహబంధంలోకి అడుగుపెట్టిన సంగతి తెలిసిందే. ఈ విషయాన్ని సీక్రెట్‌గా ఉంచడంపై ఆమె తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు.

అది పూర్తిగా వ్యక్తిగత వ్యవహారమన్నారు.'నా వివాహానికి సంబంధించిన విషయాలను వెల్లడించి అందరిలో ఆసక్తి పెంచాలని అనుకోవడం లేదు. దాని గురించి అందరూ చర్చించుకోవడం నాకు ఇష్టం లేదు.

అందుకే బయటకు చెప్పలేదు. ఇది నా అభిప్రాయం మాత్రమే. ఈ విషయంలో నా భర్తకు మరో అభిప్రాయం ఉండొచ్చు.

అందుకే మేము దీని గురించి మీడియా, సోషల్ మీడియాలో చెప్పలేదు. పెళ్లి చేసుకున్న సంగతిని ఎప్పటికీ రహస్యంగా ఉంచాలనే ఉద్దేశం మాకు లేదు. నా సన్నిహితులు, కుటుంబసభ్యులు మొదటి నుంచి దీనిలో భాగమయ్యారు.

వాళ్లకు అన్నీ తెలుసు. వాళ్ల అంగీకారంతోనే చేసుకున్నాం. పెళ్లి అనేది జీవితంలో ఒకేసారి జరుగుతుంది. దాన్ని ఆనందంగా చేసుకోవాలని నిర్ణయించుకున్నా. ఆర్భాటాలకు చోటివ్వకుండా కొందరి సమక్షంలో ఒక్కటయ్యాం. నా పెళ్లి ఫొటోలు, వీడియోలను కూడా పంచుకోవడానికి ప్రస్తుతం సిద్ధంగా లేను. భవిష్యత్తులో అందరికీ షేర్ చేయాలనుకుంటే అప్పుడు పోస్ట్ చేస్తాను' అని చెప్పారు. మార్చి 23న ఉదయ్‌పుర్‌లో తాప్సీ-మథియాస్ బో వివాహం జరిగింది. ఇటీవల వీరి పెళ్లి వీడియో లీకవ్వగా అది వైరల్‌గా మారింది

# హాలీవుడ్ యాక్షన్ మూవీ జోకర్‌కు సీక్వెల్

హాలీవుడ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ జోకర్ సినిమాకు సీక్వెల్ రానున్న విషయం తెలిసిందే. 'జోకర్: ఫోలీ ఏ డీక్స్' అంటూ ఈ సినిమా రానుండగా.. టాడ్ ఫిలిప్స్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం గ్రాఫిక్స్ పనుల్లో బిజీగా ఉంది. రీసెంట్‌గా ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్ విడుదల చేయగా.. జోక్విన్ ఫీనిక్స్‌తో పాటు పాప్‌స్టార్ లేడీగాగా కనిపించి అలరించారు. ఇదిలావుంటే తాజాగా ఈ మూవీ నుంచి మేకర్స్ టీజర్ విడుదల చేశారు. ఇక ఈ టీజర్ గమనిస్తే.. జైల్‌లో ఉన్న జోకర్‌కి లేడిగాగా పరిచయం అవుతుంది. వీళ్ల పరిచయం ప్రేమగా ఎలా మారింది. ఆ తర్వాత ఏం జరిగింది అనే స్టోరీతో ఈ సినిమా రాబోతున్నట్లు తెలుస్తుంది. ఇక ఈ మూవీ సంగీత నేపథ్యంలో రానున్నట్లు టీజర్ చూస్తే అర్థమవుతుంది. ఈ చిత్రం అక్టోబరు4, 2024న థియేటర్లలోకి రానుంది.

ప్రజాప్రశ్న
హైదరాబాద్, గురువారం 11, ఏప్రిల్ 2024

# శీతల పానీయాలు ఎంత వరకు సురక్షితం.?

- ప్రజల ఆరోగ్యాలకు విఘాతంగా మారిన శీతల పానీయాలు
- శీతల పానీయాల తయారీలపై ప్రభుత్వ పర్యవేక్షణ ఏది
- కలుషిత నీటితో తయారవుతున్న శీతల పానీయాలు
- నాసిరకం ఐస్ తో శీతల పానీయాల తయారీ
- వీటికి అలవాటు పడితే ఊబకాయం, చక్కర వ్యాధి టైప్ 2 సోకే ప్రమాధం
- శీతల పానీయాల ముసుగులో కల్తీ పానీయాల విక్రయాలు




**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** ప్రజలు వేసవికాలంలో అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వేసవి ప్రారంభమవుతుందన గానే రోడ్లపై పుట్టుకొస్తున్న శీతల పానీయాల షాపుల్లో తయారు చేస్తున్న లస్సీ, నింబు శర్బత్, సోడా పూధీనా వాటర్ వంటి పానీయాల తయారీలో వాడే నీరు ఎంత వరకు సురక్షితమైనదో చెప్పలేని పరిస్థితి. కలిషిత నీటితో తయారయే ఈ పానీయాలు ప్రజలకు ఉపశమనం కల్గించడం దేవుడెరుగు కాని ఇవి త్రాగే వారు మాత్ర అనారోగ్య సమస్యలతో ఆస్పత్రుల పాలవక తప్పదు. అలాగే శీతల పానీయాల తయారీలో వాడే నాణ్యమైన ఐస్ స్థానంలో కలిషిత నీటితో చేసిన ఐస్ వాడుచున్నట్లు సమాచారం. అలాగే వాటిల్లో రుచి కోసం పలు రసాయణాలు,కంటికి ఇంపుగా కనిపించేందుకు విషతుల్యమైన రంగులను వాడుచుండగా ప్రజలు వాటికి ఆకర్శితులై సేవించి తమ ఆరోగ్యాలను ప్రమాధంలోకి నెట్టుకుంటున్నారు. ఇకపోతే వేసవి కాలంలో ఆరోగ్య విషయాలపై నిర్లక్ష్యం వహించినట్లైతే వడదెబ్బతో పాటు డీహైడ్రేషన్ బారిన పడే ప్రమాధం ఉంది. దీనిని తట్టుకునేందుకు రోడ్ల వెంబడి విక్రయించే సోడాలు, లస్సీ, శర్బత్ పూధీనా వాటర్ వంటి శీతల పానీయాలు సేవించడం వల్ల శరీరంలో అనేక ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమయే ప్రమాదం పొంచి ఉంది. ఆలాగే ఈ శీతల పానీయాలను ప్రతిరోజు అధిక మొత్తంలో వాడడం వల్ల ఆరోగ్యానికి హాని కల్గిస్తాయి. ఊబకాయం, టైప్ -2 డయాబెటిస్, బరువు పెరగడం వంటివి వీటిని సేవించడం వల్లనే సంక్రమిస్తాయి. అలాగే దంతాలకు కూడా హాని కలిగిస్తు నోటిలోని సూక్ష్మ జీవులతో చర్య జరిపి యాసిడ్‌ను ఉత్పత్తి చేస్తాయి. దీని కారణంగా అనేక ఇబ్బందులు, అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. ఇన్ని అనర్థాలకు దారి తీసే శీతల పానీయాల తయారీదారులపై ప్రభుత్వం నిర్లక్ష్యం చూపడం గమనార్హం.

### శీతల పానీయాల వల్ల కలిగే దుష్ప్రభావాలు

**బరువు పెరుగుట..**

వైద్య నిపుణులు తెలిపిన వివరాల ప్రకారం శీతల పానీయాల వల్ల బరువు పెరుగుతారని నిపుణులు చెబుతున్నారు. సోడాలు, లస్సీలు శర్బత్ వంటి శీతల పానీయాలలో చక్కెర ఎక్కువగా ఉంటుంది. ఇది త్వరగా బరువు పెరిగేలా చేస్తుంది. ఒక కోకాకోలా బాటిల్‌లో 8 టీస్పూన్ల చక్కెర ఉంటుంది. శీతల పానీయాలు మీ దాహార్తిని తీర్చవచ్చు. కానీ ఆకలిని తగ్గిస్తుంది. దీర్ఘకాలంలో ఎక్కువగా తీసుకోవడం వల్ల అనారోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. అలాగే మధుమేహం సోకడానికి కారణం కావచ్చు. ప్రధానంగా ఇన్సులిన్ హార్మోన్ రక్త ప్రసరణ నుండి కణాలకు గ్లూకోజ్‌ను రవాణా చేయడంలో సహకరిస్తుంది. కాని ప్రతి నిత్యం శీతలపానీయాల రూపంలో చక్కెరను తీసుకుంటే సమస్య ఏర్పడే కారణంగా రక్తంలో ఇన్సులిన్ స్పైక్ అవుతుంది. సోడాలో చక్కెర ఎక్కువగా ఉన్నందున ఇన్సులిన్ నిరోధకత ఏర్పడి ఫలితంగా టైప్-2 డయాబెటిస్ వచ్చే అవకాశాలు ఉన్నాయని అనేక అధ్యయనాలు తెలియజేశాయి.

### ఫ్యాటీ లివర్..

శుద్ధి చేసిన చక్కెరలో గ్లూకోజ్, ఫ్రక్టోజ్ రెండు ప్రధాన భాగాలు. గ్లూకోజ్ మీ శరీర కణాల ద్వారా సులభంగా గ్రహించ బడుతుంది. అయితే ఫ్రక్టోజ్ ప్రత్యేకంగా కాలేయం ద్వారా ప్రాసెస్ చేయబడుతుంది. శీతల పానీయాలలో అధిక మొత్తంలో ఫ్రక్టోజ్ అనే పదార్థం ఉంటుంది. ఇది ఓవర్ లోడ్‌కు దారి తీస్తుంది. కాలేయం ఫ్రక్టోజ్‌ను కొవ్వుగా మారుస్తుంది. ఇది ఓవర్ లోడ్ ఫలితంగా కాలేయంలో పేరుకుపోతుంది. కొవ్వు కాలేయ వ్యాధికి కారణమవుతుంది. ఇది చాలా ప్రాణాంతకం.

### దంత క్షయు:

శీతల పానీయాలు మీ దంతాలపై తీవ్ర ప్రభావం చూపుతాయి. మీ దంతాలు కుళ్లిపోయే ప్రమాదం ఉంది. సోడాలలో ఫాస్పోరిక్, కార్బోనిక్ ఆమ్లాలు ఉంటాయి. ఈ రెండు కాలక్రమేణా పంటి సమస్యలకు దారి తీస్తాయి.

### అధిక కేలరీలు

సాధారణ శీతలపానీయాల బాటిల్‌లో దాదాపు 150-200 కేలరీలు ఉంటాయి. వీటిలోని చక్కర మానవుల శరీరంలో డోపమైన్‌లు సృష్టిస్తాయి. అయితే శీతలపానీయాలు తాగిన సమయంలో మీకు ఉల్లాసంగా అనిపించవచ్చు. కానీ వీటికి వ్యసనంగా మారితే ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం చూపే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.



# ముఖ్యమంత్రివా చెడ్డీ గ్యాంగ్ లీడర్‌వా.?

**- రేవంత్‌పై హరీష్ రావు ఫైర్**



**మెదక్ (ప్రశ్న న్యూస్)** కేసీఆర్ సిరిసిల్లలో వడ్ల బోనస్ గురించి మాట్లాడితే సీఎం రేవంత్ రెడ్డి చెత్త పదజాలంతో విమర్శిస్తున్నారని మాజీ మంత్రి హరీష్ రావు మండిపడ్డారు. " కేసీఆర్ డ్రాయర్ ఊడకొడ్తా అంటుండు రేవంత్ రెడ్డి, నువ్వు రాష్ట్ర ముఖ్యమంత్రివా లేదా చడ్డీ గ్యాంగ్ సభ్యుడివా " అని ప్రశ్నించారు. పటాన్ చెరువు మండలం రుద్రారం గ్రామ పరిధిలోని శ్రీ సిద్ది గణపతి దేవాలయం ఆవరణలో బీఆర్ఎస్ మెదక్ లోక్‌సభ ఎన్నికల ప్రచార రథాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డిపై విరుచుకుపడ్డారు. ఎలక్షన్స్ ముందు నోటితో తియ్యగా మాట్లాడిన రేవంత్ ఇప్పుడు నొసటితో వెక్కిరిస్తున్నారన్నారు.కాంగ్రెస్ పార్టీ వాళ్లు గారడి మాటలు చెప్పారు. రేవంత్ రెడ్డి కేసీఆర్ పై తిట్ల పురాణం మొదలు పెట్టాడు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసింది రేవంత్ రెడ్డి తిట్ల కోసమా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఫేక్ వార్తలు, లీకులతో దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. రైతులను పట్టించుకోలేదని చెప్పారు. వెంకట్రామిరెడ్డి పక్కా లోకల్ తెల్లాపూర్‌లోనే నివాసం ఉంటారని పేర్కొన్నారు. వెంకట్రామిరెడ్డి అధికారిగా మెదక్ జిల్లా ప్రజలకు సేవ చేశారని తెలిపారు. మంచి మనిషి, పరిపాలన అనుభవం ఉండి ప్రజలకు అందుబాటులో ఉండే వెంకట్రామిరెడ్డిని గెలిపించాలని కోరారు. దుబ్బాక ప్రజలు బీజేపీ అభ్యర్థి రఘునందన్‌రావును చిత్తు చిత్తుగా ఓడించారు. పదేళ్ల బీజేపీ పాలనలో ప్రజలకు చేసింది ఏమీలేదన్నారు. భవిష్యత్తు అంతా బీఆర్ఎస్ పార్టీ దేనని స్పష్టం చేశారు. మళ్లీ అధికారంలోకి వచ్చేదిబీఆర్ఎస్ పార్టీయేనని, మన ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేసే వెంకట్రామి రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ వంద రోజుల పాలనలో అన్ని వర్గాలను మోసం చేసింది. ఏ ముఖం పెట్టుకుని ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలు ఓట్లు అడుగుతారు. కాంగ్రెస్ అభయహస్తం అక్కరకురాని హస్తం లాగా తయారయ్యింది. 2004 నుంచి 2019 వరకు మెదక్ గడ్డపై గులాబీ జెండా ఎగురుతూనే ఉంది. ఈసారి కూడా మెదక్ గడ్డపై బీఆర్ఎస్ జెండా ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు.

# రాజకీయ పార్టీలకు కేంద్ర ఎన్నికల సంఘం షాక్

**- హోర్డింగ్స్‌పై ప్రచురణ కర్తల పేర్లు తప్పనిసరిగా ముద్రించాలి**




**న్యూ ఢిల్లీ (ప్రశ్న న్యూస్):** రాజకీయ పార్టీలకు కేంద్ర ఎన్నికల సంఘం షాక్ ఇచ్చింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసే హోర్డింగ్స్ విషయంలో తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని సూచించింది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం జాయింట్ డైరెక్టర్ అనూజ్ చండక్ ఓ ప్రకటన విడుదల చేశారు. అభ్యర్థుల ప్రచార ఖర్చును అంచనా వేయడానికి హోర్డింగ్స్‌పై ప్రచురణ కర్తల పేర్లు తప్పనిసరిగా ముద్రించాలని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఇటీవల కాలంలో ప్రచురణ కర్తల పేర్లు లేకుండా ఎన్నికల ప్రచారానికి సంబంధించిన బ్యానర్లు, హోర్డింగ్స్ ఎక్కువుగా ఏర్పాటు చేస్తున్నారు. దీంతో ఎన్నికల సంఘం రంగంలోకి దిగి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికలు జరిగే అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలి ప్రాంతాలకు ఈ నిబంధనలు వర్తిస్తాయని అధికారులు తెలిపారు. అలాగే ఎన్నికల సంబంధిత సామాగ్రి, హోర్డింగ్స్ విషయంలో కఠినంగా వ్యవహరించాలని అధికారులకు ఈసీ సూచించింది. ఛీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్, జ్ఞానేష్ కుమార్, సుఖ్‌బీర్ సింగ్ సంధు ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు అనూజ్ చండక్ తెలిపారు.ప్రజాప్రతినిధ్య చట్టం 1951 ప్రకారం ఎన్నికల ప్రచారంతో సంబంధం ఉన్న కరపత్రాలు, పోస్టర్లు, ప్లకార్డులు, బ్యానర్లపై ప్రచురుణ కర్త పేరు లేకుండా ముద్రించడానికి వీలులేదన్నారు. అధికారంలో ఉన్న రాజకీయ పార్టీలు ప్రభుత్వ ఖర్చుతో రాజకీయ ప్రకటనలు ఇవ్వరాదని తెలిపారు. ప్రతి రాజకీయ పార్టీ తమ ప్రకటనలను ముందుగానే సర్టిఫికేషన్ చేయించుకోవాలని ఎన్నికల సంఘం అధికారులు సూచించారు.

# ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిపై పీటముడి

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఖమ్మం అభ్యర్థిని ఎంపిక చేయడం కాంగ్రెస్ పార్టీ హైకమాండ్‌కు కత్తి మీద సాములా మారింది. గట్టి పోటీ ఉన్న నల్లగొండ, భువనగిరి వంటి స్థానాలకూ అభ్యర్థుల్ని ఖరారు చేశారు కానీ.. ఖమ్మం విషయంలో మాత్రం ఏ నిర్ణయానికి రాలేకపోతున్నారు. తెలంగాణ లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పోటీ లేదని సులువుగా గెలిచేస్తుందని భావిస్తున్న నియోజకవర్గాల్లో ఖమ్మం ఒకటి. అసెంబ్లీ ఎన్నికల్లో ఏడు స్థానాల్లోనూ కాంగ్రెస్ మిత్రపక్ష అభ్యర్థులు భారీ మెజార్టీలతో విజయం సాధించారు. అయినా ఖమ్మంలో అభ్యర్థిని ఖరారు చేయడానికి కిందా మీదా పడుతున్నారు.



**- ముగ్గురు కీలక మంత్రుల పోటీ - అందరికీ నిరాశే**

ఉమ్మడి ఖమ్మం జిల్లా కోటాలో ఉన్న ముగ్గురు మంత్రుల కుటుంబీకులూ టిక్కెట్ల కోసం ప్రయత్నించారు. తాను పార్టీలో చేరిన సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం తన సోదరుడికి ఎంపీ టిక్కెట్ కావాలని పొంగులేటి పట్టుబట్టారు. ఓ దశలో అభ్యర్థిగా పొంగులేటి ప్రసాద్ రెడ్డి పేరు ఖరారయిందని అనుకున్నారు. కానీ తర్వాత ఆయన పేరు వెనుకబడిపోయింది. సీఎం పదవి విషయంలో హైకమాండ్ ఆదేశాలకు కట్టుబడి ఉన్నానని తన భార్యకు ఎంపీ టిక్కెట్ ఇవ్వాలని మల్లు భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు. భట్టి విక్రమార్క భార్య నందిని బలప్రదర్శన కూడా చేశారు. గాంధీ కుటుంబీకులు పోటీ చేయకుంటే తనకే టిక్కెట్ ఇవ్వాలని ఆమెడిమాండ్ చేశారు. ఇక మరో మంత్రి తన కుమారుడు యుగంధర్ గురించి ఆలోచించాలని హైకమాండ్ ముందు ప్రతిపాదన పెట్టారు.కానీ సీరియస్ గా ప్రయత్నించలేదు. సమీకరణాలు కుదిరి చాన్స్ ఇస్తే పోటీ చేస్తారన్నట్లుగా ఉన్నారు. అయితే ఈ ముగ్గరి వారసుల్ని హైకమాండ్ నిర్మోహమాటంగా రేసు నుంచి తప్పించింది.

**- రెడ్డి వర్గానికి చాన్స్ లేనట్లే**

మొదట్లో పొంగులేటి ప్రసాద్ రెడ్డి వైపు మొగ్గు కనిపించినట్లు ఉన్నా తెలంగాణలో లోక్ సభ సీట్లలో అత్యధికం రెడ్డి వర్గానికే కేటాయించిన ట్లు అవుతుందని వెనుకడుగు వేసారు. అక్కడ బీసీ లేదా కమ్మ సామాజికవర్గానికి సీటు కేటాయించాల్సి ఉంది. అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు కమ్మ సామాజికవర్గానికి సంప్రదాయంగా టిక్కెట్ కేటాయిస్తూ వస్తున్నారు. అందుకే ముందుగా కాంగ్రెస్ పార్టీ ఆ వర్గం నుంచే బలమైన నేతల్ని పరిశీలించింది. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున నుంచి అభ్యర్థి అవుతారని అనుకున్న వంకాయలపాటి రాజేంద్ర ప్రసాద్ అనే వ్యాపారవేత్త పేరు ఎక్కువగా వినిపిస్తోంది. ఆయన ఇటీవల కాంగ్రెస్ లో చేరారు. ఆర్థికంగా బలవంతుడు కావంతో హైకమాండ్ ఆలోచన చేస్తోంది. ఆయన కూడా కమ్మ సామాజికవర్గం నేతనే. అయితే చాయిస్ ఆయన దగ్గరనే ఆపలేదు. రకరకాల కాంబినేషన్లను.. పేర్లను పరిశీలిస్తున్నారు.

**- బీసీ నేతల పేరూ పరిశీలన - నామాకు సమఉజ్జీ ఉండాలనుకుంటున్న హైకమాండ్**

ఈ సారి బీసీలకు చాన్స్ ఇద్దామన్నా చర్చలు కూడా ఆ పార్టీ నేతలు చేసిన్నట్లగా తెలుస్తోంది. ఖమ్మం నియోజకవర్గంలో మొత్తం 16 లక్షలకు పైగా ఓటర్లు ఉండగా అందులో సగం మంది బీసీ ఓటర్లు ఉన్నరని అంచనా. అందులోనూ యాదవ సామాజిక ఓటర్లు ఎక్కువగా ఉన్నారు. ఈ వర్గం నుంచి పార్టీని అంటి పెట్టుకుని ఉన్న నాగ సీతారాములు అనే నేత పేరును పరిశీలించారు. అయితే ఆయన క్యాడర్ కు పెద్దగా పరిచయం ఉన్న నేత కాకపోవడంతో పక్కన పెట్టారు. మళ్లీ కొత్త కొత్త నేతల పేర్లు తెరపైకి వస్తున్నాయి. గత ఎన్నికలకు ముందు కాంగ్రెస్ లో చేరిన మండవ వెంకటేశ్వరరావు పేరును కూడా హైకమాండ్ వద్ద ఉందని అంటున్నారు. ఆయన నిజామాబాద్‌కు చెందిన నేత.

**- రేవంత్ మదిలో ఏముందో.?**

అయితే కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ భిన్నమైన ఆలోచనలు చేస్తోందని కేబినెట్ కూర్పు అంశాలనూ పరిగణనలోకి తీసుకుంటున్నట్లుగా తాజాగా ప్రచారం జరుగుతోంది. సింపుల్‌గా గెలిచే సీటు కాబట్టి పోటీ ఎక్కవగా ఉందని అగ్రనేతలంతా పట్టుబడుతూండటం వల్ల సమస్యలు వస్తున్నాయని చివరికి ఇది ఎటు దారి తీస్తుందోనన్న ఆందోళన కాంగ్రెస్‌లో ఉంది. అయితే ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి మాటలకు హైకమాండ్ విలువ ఇస్తుంది.

ఆయన అభిప్రాయాన్ని బట్టి తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

# భువనగిరిపై రేవంత్ సమీక్ష

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** సీఎం రేవంత్ రెడ్డి ఎంపీ రాజగోపాల్ రెడ్డి నివాసానికి వెళ్లారు. భువనగిరి పార్లమెంట్ ముఖ్య నేతలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లోక్ సభ ఎన్నికల్లో అనుసరించాల్సిన విధి విధానాలపై దిశానిర్దేశం చేశారు. సిట్టింగ్ స్థానాన్ని నిలుపుకునేందుకు ప్రతి ఒక్కరూ కింది స్థాయి నుంచి పనిచేయాలని ఆదేశాలు జారీ చేశారు. భువనగిరి పార్లమెంట్ సిగ్మెంట్ ముఖ్య నేతలతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నిర్ణయాలపై దిశా నిర్దేశం చేశారు. భువనగిరి టికెట్ ఆశించి అసంతృప్తితో ఉన్న నేతలు సమన్వయంతో ముందుకు పోవాలని సీఎం వారికి సూచించారు. ఈ నెల 21న భువనగిరిలో చామల కిరణ్ కుమార్ రెడ్డి నామినేషన్ వేయనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి పార్టీ ముఖ్య నేతలకు వెల్లడించారు. భువనగిరిలో నామినేషన్ వేసిన తొలిరోజునే సీఎం భారీ బహిరంగ ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకుంది.17 నియోజకవర్గాల్లో నామినేషన్ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా హాజరుకానున్నట్లు కాంగ్రెస్ పార్టీ తెలియజేసింది. మే మొదటి వారంలో భువనగిరిలో పార్లమెంట్ నియోజకవర్గంలో నిర్వహించబోయే భారీ బహిరంగ సభకు ప్రియాంక గాంధీ హాజరుకానున్నట్లు కాంగ్రెస్ అధిష్ఠానం వెల్లడించింది. భువనగిరిలో చామల కిరణ్ కుమార్ రెడ్డికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా చామల కిరణ్ కుమార్ రెడ్డి పోటీ చేస్తుండగా.. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా క్యామ మల్లేష్ ఎన్నికల బరిలో నిలబడనున్నారు. గత ఎన్నికల్లోనూ భువనగిరిలో కాంగ్రెస్ పార్టీ గెలిచింది. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎన్నికయ్యారు. ఎమ్మెల్యేగా గెలవడంతో ఎంపీగా రాజీనామా చేశారు. ప్రస్తుతం భువనగిరికి సిట్టింగ్ ఎంపీ గా ఎవరూ లేరు.గతంలో రాజగోపాల్ రెడ్డి.. రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు చేసేవారు. ఆయననే కారణంగా చూపి బీజేపీలో చేరారు. తర్వాత మళ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచే అవకాశం ఉందని.. మళ్లీ కాంగ్రెస్ లో చేరారు. తనపై ఎన్ని విమర్శలు చేసినా.. రేవంత్ రెడ్డి.. ఎప్పుడూ పట్టించుకోలేదు. ఇప్పుడు భువనగరిలో గెలుపు బాధ్యతల్ని తీసుకునేందుకు కోమటిరెడ్డి కూడా రెడీ అయ్యారు.

# కవిత కేసులో సిబిఐ ఇంటరాగేషన్



న్యూఢిల్లీ,ఏప్రిల్10(ఆర్ఎన్ఎ): ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో అరెస్ట్ అయి తీహార్ జైలులో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా సీబీఐ ఇంటరాగేషన్ చేయడాన్ని కవిత తరపు న్యాయవాదులు తప్పుబట్టారు. సీబీఐ ప్రశ్నించడాన్ని సవాల్ చేస్తూ ఢిల్లీ రౌజ్ అవెన్యూ కోర్టులో కవిత పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై బుధవారం కోర్టులో విచారణ జరిగింది. ఈ పిటిషన్‌పై ఈనెల 26న సీబీఐ ప్రత్యేక కోర్టులో విచారణ జరుగనుంది. ఇప్పటికే కోర్టులో వాదనల సందర్భంగా కవితను తీహార్ జైల్లో విచారించామని కోర్టుకు సీబీఐ తెలిపింది. అయితే పిటిషన్‌పై రిప్లై కాపీ ఇవ్వలేదు. దీనిపై రిప్లై ఇవ్వాల్సిన అవసరం లేదని సీబీఐ తెలిపింది. అటు కవిత తరపున రాణా, మోహిత్ రావు వాదనలు వినిపించారు. సీబీఐ తమకు రిప్లై కాపీ ఇవ్వలేదని కవిత తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. సీబీఐ విచారణపై శనివారం సాయంత్రం 5:30 గంటలకు ఆర్డర్ వచ్చిందని తెలిపారు. అయితే కవితను 6వ తేదీన మధ్యాహ్నం 12:30 గంటలకే సీబీఐ విచారించిందని చెప్పారు. ఆర్డర్ రాకుండానే సీబీఐ విచారణ జరిపిందని కవిత తరపు న్యాయవాది కోర్టుకు తెలియ జేశారు. ముందుగా విచారించాలంటే మరోసారి అప్లికేషన్ దాఖలు చేయాల్సి ఉంటుందని జడ్జి సూచించారు. దీంతో 26వ తేదీన వాదనలు వినిపించేందుకు సిద్ధంగా ఉన్నామని సీబీఐ చెప్పింది. ఈ క్రమంలో ఈ కేసు తదుపరి విచారణను కోర్టు ఈనెల 26వ తేదీ మధ్యాహ్నం 12:30 గంటలకు వాయిదా వేసింది.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588